


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**400 రోజులు, 4000 కిలోమీటర్లు**

# 1300 కిలో మీటర్లు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

2014 లో కరెంటు కొరత ఉండగా అధిగమించి మిగులు కరెంటు సాధించాం. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా కరెంటు రేట్లు పెంచలేదు. కరెంటు రేట్లు పెంచకుండా మిగులు కరెంటును సాధించాం. సమర్థవంతమైన పాలనను ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


## ప్రజలే నా ధైర్యం .. బెదిరిస్తే భయపడను

### చంద్రబాబు వెల్లడి



**సైకోలను అణచివేయాలని పిలుపు**

**సెటిల్మెంట్ లలో ఫస్ట్, సేవల్లో లాస్ట్**

**పేదలతో జగన్ వెటకారం**

**వివేకా హంతకులను కాపాడేందుకు జగన్ తంటాలు**

**పేటీఎమ్ ప్రచారాలు తిప్పికొట్టాలని యువతకు పిలుపు**

**ఎస్ కోట బహిరంగసభలో చంద్రబాబు ధ్వజం**

బెదిరిస్తే భయపడడానికి నేను సామాన్యుడిని కాదు. నా ధైర్యమే ప్రజలు. నేను మాట్లాడేది ప్రజల కోసం. ఖబడ్దార్ గుర్తుపెట్టుకోండి అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి ఎస్ కోట లో జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతకు ముందు ఎస్ కోట లో నిర్వహించిన రోడ్ షో కు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. రహదారులన్నీ జనసందోహంతో కిక్కిరిసిపోయాయి. అడుగడుగునా చంద్రబాబు కు జనం నీరాజనాలు పట్టారు. ప్రధానంగా మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రబాబు తన ప్రసంగంలో సైకోలను అణిచివేయాలన్నారు. సెటిల్మెంట్లు చేయడంలో జగన్ దిట్ట అని విమర్శించారు. ప్రతి స్కీము ఒక VIలో

## యువగళం ప్రస్థానంలో మరో మజిలీ





**1300 కిలోమీటర్లు పూర్తి**

**పసుపు మార్కెట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు హామీ**

**నంద్యాల రూరల్ మండలం కానాలలో**

**శిలాఫలకం ఆవిష్కరణ**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం మరో మజిలీ చేరుకుంది. పాదయాత్ర 103 వ రోజున 1300 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ప్రతి వంద కిలోమీటర్ల కు ఒక నిర్దిష్ట హామీ ఇస్తూ అందుకు గుర్తుగా శిలాఫలకం ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. లోకేష్ 1300 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి అయిన సందర్భంగా మరొక హామీ ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం రాగానే ఆ ప్రాంతంలో పసుపు మార్కెట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అందుకు గుర్తుగా నంద్యాల రూరల్ మండలం కానాల పంచాయతీలో శిలాఫలకం ఆవిష్కరించారు.

## టిడ్కో ఇల్లు మీ ఆస్తి .. వదలిపెట్టొద్దు

### లబ్దిదారులకు చంద్రబాబు సూచన

టిడ్కో ఇల్లు మీ ఆస్తి.వదలిపెట్టొద్దు అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం పెందుర్తి అసెంబ్లి నియోజకవర్గంలోని టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. తెలుగు దేశం హయాంలో సకల వసతులతో నిర్మించిన ఇళ్లను ఇప్పటికీ తమకు కేటాయించకపోవడంపై లబ్దిదారులు చంద్రబాబు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వారినుద్దేశించి



చంద్రబాబు మాట్లాడుతూ 1983లో ఎన్టీ రామారావు పక్కా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారన్నారు. పేదవాడి సొంతింటి కల నిజం IVలో

## విద్యుత్ కొనుగోళ్లపై విచారణకు సిద్ధమా?: పయ్యావుల కేశవ్

3లో



## పెండింగ్ ప్రాజెక్టలన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం

### రైతుల ఆత్మీయ సమావేశంలో నారా లోకేష్ వెల్లడి



**రాయలసీమ లో అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు**

**జోన్‌ల వారీగా పంటలపై అధ్యయనం చేసి రైతులకు సూచనలు**

**వ్యవసాయ పరిశోధనా కేంద్రాల ఏర్పాటు**

**విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల రేట్లు తగ్గిస్తాం**

**వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం అందిస్తాం**

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు అన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ గురువారం నంద్యాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారి సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాయలసీమలో అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. గుండ్రేవుల ప్రాజెక్టు టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ లో ఏ జోన్ లో ఎటువంటి పంటలు వెయ్యాలో అధ్యయనం చేసి రైతులకు సహకారం అందిస్తాం. బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో వ్యవసాయంపై అనేక పరిశోధనలు చేస్తున్నారు. ఏపిలోనూ వ్యవసాయ పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రిపేర్ వర్క్స్ పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తాం అని లోకేష్ రైతులకు హామీ ఇచ్చారు. రాయలసీమ రైతులకు నీరు అందిస్తే బంగారం పండిస్తారు అని ప్రశంసించారు. టిడిపి హయాంలో ఎవరైనా నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మాలి అంటే భయపడేవారు. జగనే 420 కాబట్టి ఇప్పుడు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల Vలో

చైతన్యరథం

# నంద్యాల నియోజకవర్గంలో ఉత్సాహంగా యువగళం

● 1300 కి.మీ. అధిగమించిన సందర్భంగా కానాలలో శిలాఫలకం ● పసుపు మార్కెట్, కోల్డ్ స్టోరేజ ఏర్పాటుకు యువనేత హామీ!



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 103వరోజు నంద్యాల అసెంబ్లి నియోజకవర్గ పరిధిలో ఉత్సాహంగా సాగింది. పాదయాత్ర 1300 కి.మీ. మైలురాయిని అధిగమించిన సందర్భంగా నంద్యాల యాతం ఫంక్షన్ హాలు సమీపాన లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక నంద్యాల రూరల్ కానాలలో పసుపు మార్కెట్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుకు యువనేత లోకేష్ హామీ ఇచ్చారు. 50రోజులుగా కుడిభుజంనొప్పితో బాధపడుతున్నప్పటికీ యువనేత లోకేష్ మొక్కవోని పట్టుదలతో పాదయాత్ర కొనసాగిస్తున్నారు. గురువారం డాక్టర్ల సూచనమేరకు నంద్యాల పద్మావతినగర్ లో మ్యాగ్న ఎంఆర్ఐ సెంటర్ లో నారా లోకేష్ కుడి భుజానికి ఏంఆర్ఐ స్కానింగ్ చేయించారు. పాదయాత్ర ఉమ్మడి అనంతపురం జిల్లా



కదిరి నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించిన సందర్భంలో భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తల తోపులాటలో నారా లోకేష్ కుడి భుజానికి గాయమైంది. అప్పటి నుండి నొప్పితో బాధపడుతూనే లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఫిజియోథెరపీ, డాక్టర్ల సూచన మేరకు జాగ్రతలు తీసుకున్నా నొప్పి తగ్గలేదు. 50 రోజులు దాటిపోయినా నొప్పి తగ్గకపోవడంతో డాక్టర్ల సూచన మేరకు ఎంఆర్ఐ స్కానింగ్ చేయించారు.

ఇదిలావుండగా, గురువారం కానాలలో లోకేష్ పాదయత్ర సందర్భంగా రోడ్లన్నీ జనంతో కిటకిటలాడాయి. యువనేతను చూసేదుకు భారీగా జనం



రోడ్లపైకి తరలివచ్చారు. ముస్లిం మైనారిటీలు యువనేతకు స్వాగతం పలికి తమ సమస్యలను విన్నవించారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న యువత, మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, వేసవిలో విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. మరో ఏడాది ఓపికపడితే రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు తీరుస్తుందని



భరోసా ఇచ్చి లోకేష్ ముందుకు సాగారు.

అంతకుముందు యాతం ఫంక్షన్ హాలువద్ద రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన లోకేష్ వారి సమస్యలు తెలుసుకున్నారు. దారిపొడవునా కుందూనది పరీవాహక గ్రామాల ప్రజలు, జాతీయ రహదారి ఎలైన్ మెంట్ మార్పు బాధితులు, వడ్డెరలు, ముస్లింలు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఈరోజు 17.3 కి.మీ. మేర యువనేత పాదయాత్ర కొనసాగింది. ఇప్పటివరకు మొత్తం 1319.1 కి.మీ.ల పాదయాత్ర పూర్తయింది.

















# అధికారంలోకి రాగానే జీవో 217 రద్దు చేస్తాం

## మత్స్యకారులకు చంద్రబాబు హామీ



టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్ సర్కారు తెచ్చిన జీవో 217ను రద్దు చేస్తాం అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం పెందుర్తి లో మత్స్యకారులతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు వారి సమస్యలను చద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. వాటన్నింటిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. స్థానిక చేపల చెరువులోని చేపలను పట్టుకునే హక్కు స్థానిక మత్స్యకారులకే ఉండేలా నాడు అనుమతులు ఇచ్చామని చెప్పారు. మత్స్యకారుల పడవలకు డీజిల్ పై ఆరు రూపాయలు సబ్సిడీ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమన్నారు. జగన్ జీవో నెంబర్ 217 తెచ్చి మత్సకారులు స్థానిక నీటివనరులు, చెరువుల్లో చేపలు పట్టుకునే అవకాశం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులను బోట్లు కొనుక్కోడానికి సబ్సిడీ ఇచ్చింది టీడీపీయేనని చెప్పారు. నేడు సవాలక్ష ఆంక్షలు, షరతులతో మత్స్యకారుల వృత్తినే దెబ్బతీశారన్నారు. తెలుగు దేశం ఆవిర్భావం తరువాత బిసిలకు రాజకీయ అవకాశాలు వచ్చాయి.

బిసి వర్గాలకు తెలుగు దేశం ఇచ్చిన రాజకీయ రిజర్వేషన్ల వల్లనే వారి నాయకత్వం పెరిగింది. టిడిపి హయాంలో 34 శాతం ఉన్న బిసిల రిజర్వేషన్లు జగన్ అసమర్థత కారణంగా 24 కు శాతానికి తగ్గాయని ఆరోపించారు. ఈ నాలుగేళ్లలో జగన్ రెడ్డి బీసీలకు ఏం చేశాడు? ఒక్క పథకం అయినా ఇచ్చాడా అని ప్రశ్నించారు. పది రూపాయిలిచ్చి, వంద దోస్తున్నాడు. పప్పు, ఉప్పు, గ్యాస్ సహా అన్నింటిలో ధరలు పెంచేశారు. మద్యంపై జే ట్యాక్స్ వేసి దోచుకుంటున్నాడు. నాణ్యత లేని మద్యంతో మీ ఆరోగ్యంతో ఆడుకుంటున్నాడు అని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సహజ వనరులను దోచుకుంటున్నారు. విశాఖను దాదాపుగా కబ్జా చేసేశారు. మత్స్యకారుల సమస్యలపై చర్చించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఆదుకుంటామని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు.

## అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

### మాజీ సైనికోద్యోగులకు చంద్రబాబు హామీ



టిడిపి అధికారంలోకి రాగానే మాజీ సైనికోద్యోగుల సమస్యలన్నీ పరిశీలించి వారి పరిష్కారానికి కృషి చేయగలనని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం పెందుర్తి నియోజకవర్గ పర్యటనలో నున్న చంద్రబాబును మాజీ సైనికోద్యోగుల సంఘం ప్రతినిధులు కలసి వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మాజీ సైనికోద్యోగులకు ప్రభుత్వ హౌసింగ్ కాలనీ కేటాయించాలని, రీ సెటిల్మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు 10 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని, ప్రభుత్వ పాటశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ఇతర విద్యా సంస్థలలో సీట్లలో ఈ ఎస్ ఎం పిల్లలకు 5 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాలని, ఈ ఎస్ ఎం అంత్యక్రియలకు రూ. 50 వేలు ఇవ్వాలని, కుమార్తెల వివాహానికి రూ. లక్ష ఇవ్వాలని, ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయంలో కనీసం ఒక కమ్యునిటీ హాల్ నిర్మించాలని కోరుతూ వారంతా చంద్రబాబు కు వినతిపత్రం అందజేశారు.



## లోకేష్ కు వైద్య పరీక్షలు

### కుడి భుజానికి ఎం ఆర్ ఐ స్కానింగ్

యువగళం పాదయాత్రలో నున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. యువగళం పాదయాత్ర లో భాగంగా అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలో ప్రవేశించినప్పుడు భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తల తోపులాటలో నారా లోకేష్ కుడి భుజానికి గాయం అయింది. అయినప్పటికి ఆ నొప్పిని పంటిబిగువున భరిస్తూనే లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. గత 50 రోజులుగా ఆ నొప్పితోనే లోకేష్ పాదయాత్ర నిర్వహిస్తున్నారు. వైద్యులు, ఫిజియోథెరపిస్ట్ లు సూచనల మేరకు జాగ్రత్తలు పాటిస్తున్నప్పటికి నొప్పి తగ్గకపోవటంతో ఎం ఆర్ ఐ స్కానింగ్ చేయించాలని వైద్యులు సూచించారు. వైద్యుల సూచన మేరకు నంద్యాల లోని మ్యాగ్నా ఎం ఆర్ ఐ సెంటర్ లో గురువారం లోకేష్ కు స్కానింగ్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు.

## మైనారిటీ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం: నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే మైనారిటీల ఆస్తులకు రక్షణ కల్పించడంతోపాటు మసీదుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం కానాల గ్రామ ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామానికి 2018లో టిడిపి హయాంలో షాదీఖానాకు రూ.50లక్షలు మంజూరు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నిధులను నిలిపేసింది. మీరు మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆ నిధులను విడుదల చేయాలి.మా గ్రామంలోని జామియా మసీదు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది. అందులో సామాన్లు కూడా కాలిపోయాయి. మసీదు కూడా పాక్షికంగా దెబ్బతింది. మసీదు పునర్నిర్మాణంతోపాటు, అందులో సామాన్లు కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనారిటీలపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మైనారిటీల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దుల్హాన్, రంజాన్, విదేశీ విద్య వంటి పథకాలను రద్దుచేసింది. మైనారిటీల కోసం ఖర్చుచేయాల్సిన రూ.5,400 కోట్ల సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్ల వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసిపి నేతలు కబ్జా చేశారు. గత ప్రభుత్వంలో మైనారిటీల కోసం అమలుచేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



# 167 కె జాతీయ రహదారి అలైన్మెంట్ మార్పులపై పరిశీలన

## కేంద్రానికి లేఖ రాస్తామని నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే 167కె జాతీయ రహదారి నిర్మాణంలో ఎలైన్ మెంట్ మార్పులపై కేంద్రానికి లేఖరాస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నంద్యాల నియోజకవర్గం కానాల రైతునగర్ వాసులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు.

167కె జాతీయ రహదారి నిర్మాణంలో మా పొలాలు పోతాయని గెజిట్ నోటిఫికేషన్ లో బయటపడింది. తర్వాత మేము ఆరా తీయగా అలైన్ మెంట్ విషయంలో అధికారపార్టీ కుట్ర బయటపడింది. ఎమ్మెల్యే శిల్పారవి వారి స్వార్థం కోసం ఎలైన్ మెంట్ మార్పించారని అర్థమైంది. మా ఎమ్మెల్యే శిల్పా రవి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మా ప్రాంతంలో వందల ఎకరాల్లో వెంచర్లు వేశారు. వారి వెంచర్లతోపాటు వారి బంధువులు, బినామీల వెంచర్లు కాపాడుకోవడానికి ఎలైన్ మెంట్ మార్చారు. జాతీయరహదారి నిబంధనల ప్రకారం దేవాలయాలు, చర్చిలు, మసీదులు ఉన్నపుడు, గ్రామం రెండుగా విడిపోయేటప్పుడు మాత్రమే ఎలైన్ మెంట్ మార్చే అవకాశం ఉంది. నంద్యాల నుంచి జమ్మలమడుగు వెళ్లే రహదారిని అనేక ఒంపులు తిప్పుతూ అధికారపార్టీ నాయకుల వెంచర్లు తాకుతూ వెళ్లేవిధంగా ఎలైన్ మెంట్ మార్చారు. పేదరైతుల నిస్సహాయతను అసరాగా చేసుకొని వారి భూములు టార్గెట్ చేస్తూ రహదారి ఎలైన్ మెంట్ మార్చారు. ఒక పథకం ప్రకారమే పెద్దల భూములకు విలువవచ్చే విధంగా ఎలైన్ మెంట్ మార్చారు. ఈ విషయమై మేము జాయింట్ కలెక్టర్ ను కలువగా ఆమె మమ్మల్ని దుర్భాషలాడి బెదిరించారు. అనేక ఆందోళనల తర్వాత మా సమస్యను జాతీయ రహదారి మంత్రిత్వశాఖ, మానవహక్కుల కమిషన్ కు తెలియజేశాము.

కేవలం అధికార పార్టీ స్వార్థం కోసం పేదరైతులను ఇబ్బంది పెడుతున్నారు. మా సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి చిన్న, సన్నకారు రైతులమైన మాకు న్యాయం జరిగేలా చూడండి. అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోంది. అధికారపార్టీ నేతల అరాచకాలకు అంతూపొంతూ లేకుండా పోతోంది. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నేతలు ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియాలుగా మారి అడ్డగోలు దోపిడీకి తెగబడుతున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుబడిని ప్రైవేటు భూములను సైతం బెదిరించి లాక్కుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. జగన్ కు అధికారమిచ్చింది ప్రజలకు మంచిచేయడానికే తప్ప అధికారపార్టీ అడ్డగోలు దోపిడీకి లైసెన్సు ఇవ్వలేదు. భూమిపైనే ఆధారపడిన పేదరైతులకు అండగా నిలచి, వారికి న్యాయం జరిగేలా చూస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# విదేశీ ఉద్యోగాలకి దిక్సూచి టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్

## నారా లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన యూఎస్ఏ వెళ్తున్న యువకులు



ఏపీలోని నిరుద్యోగులకి శిక్షణ ఇచ్చి విదేశాలలో ఉద్యోగాలు కల్పించే వేదికగా టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ నిలిచిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశంసించారు. ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలో టిడిపి ఎంపవర్ మెంట్ సెంటర్ లో శిక్షణ పూర్తిచేసుకుని యూఎస్ఏ వెళ్తున్న విద్యార్థులు గురువారం నంద్యాల యువగళం పాదయాత్ర క్యాంప్ సైట్ వద్ద నారా లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితోపాటు రవికుమార్ వేమూరు ఎన్ఆర్ఐ టిడిపి, మల్లిక్ మేదరమెట్ల, టిడిపి ఎంపవర్ మెంట్ యూఎస్ఏ కోఆర్డినేటర్, గరిమెళ్ల రాజశేఖర్ ఆర్థోపెడిక్ సర్జన్, విశాఖపట్నం ఉన్నారు. టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న బనగానపల్లికి చెందిన సురేంద్ర టెక్సాస్ లో హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు ఇంటర్న్‌షిప్ చేయడానికి వెళుతున్నారు. అనంతపురానికి చెందిన ఇంతియాజ్ పెన్సిల్వేనియాకి హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు ఇంటర్న్‌షిప్ అవకాశం దక్కించుకున్నారు. విదేశీ అవకాశాలు దక్కించుకున్న యువకులు, ఎన్ఆర్ఐ టిడిపి, టిడిపి ఎంపవర్ మెంట్ నిర్వాహకులను ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ అభినందించారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్ఆర్ఐ టిడిపి సెల్ ఆధ్వర్యంలో టిడిపి కేంద్ర కార్యాలయం మంగళగిరిలోని టిడిపి ఎంపవర్ మెంట్ లో కామర్స్ గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లకు టాలీ కోర్సులో ఉద్యోగ ఆధారిత ఉచిత శిక్షణను గత కొంతకాలంగా అందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో వివిధ కోర్సులలో శిక్షణ ఇస్తున్నారు. అక్కౌంట్స్ లో టాలీ-బుక్ కీపింగ్, సాఫ్ట్‌వేర్ లో జావా, పైథాన్, డేటా అనలిటిక్స్ లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు చూపిస్తున్నారు. యూఎస్ఏలో టీచర్, హెూటల్ మేనేజ్‌మెంట్ ఉద్యోగాలు కల్పిస్తున్నారు. గల్ఫ్‌లో ఎలక్ట్రీషియన్ జాబ్స్ కి పంపిస్తున్నారు. పూర్తి ఉచితంగా శిక్షణ అందించి ట్రైనీలు, అప్రెంటిషిప్, ఇంటర్న్‌షిప్ గా విదేశాలలో యువతకి ఉద్యోగ-ఉపాధి అవకాశాలు చూపిస్తోంది ఎన్ఆర్ఐ టిడిపి.

# గోస్పాడు ఎత్తిపోతల పథకాన్ని అందుబాటులోకి తెస్తాం

## నారా లోకేష్ హామీ




మొత్తమ్మీద కరెంటు బిల్లులు కట్టలేక పథకాలను మూసేసిన దిక్కుమాలిన ప్రభుత్వం మరొకటిలేదు అని లోకేష్ విమర్శించారు.

టిడిపి అధికారంలోకి వచ్చాక నిరుపయోగంగా ఉన్న గోస్పాడు ఎత్తిపోతల పథకాన్ని అందుబాటులోకి తెస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు గ్రామప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో 2015లో రూ.5.20కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఈ పథకం గత రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ఎత్తిపోతల పథకం కింద 600ఎకరాల పొలం సాగుబడిలో ఉంది. కానీ నేడు ఈ భూములు బీడుగా మారాయి. అధికారులకు సమస్యలు వివరించినా పట్టించుకునేవారు లేరు. మీరు అధికారంలోకి వచ్చాక ఎత్తిపోతల పథకాన్ని అందుబాటులోకి తెచ్చి సాగునీరు అందించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి హయాంలో రైతులకోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ఎత్తిపోతల పథకాలను చేపడితే, వాటికి కరెంటు బిల్లులు, నిర్వహణ నిధులు ఇవ్వలేక పాడుబెడుతున్న అసమర్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. కర్నూలుజిల్లాలో దాదాపు 50వేలఎకరాలకు సాగునీరు అందించి గురురాఘవేంద్ర ప్రాజెక్టు అనుబంధ ఎత్తిపోతల పథకాలకు రూ.132 కోట్ల కరెంటు బిల్లులు బకాయి చెల్లించలేక మూలనబెట్టారు. దేశం

చైతన్యరథం

# టిడ్కో ఇల్లు మీ ఆస్తి .. వదలిపెట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)



చేయాలనేదే నా లక్ష్యం అని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ సహాయ సహకారాలతో టిడ్కో ఇళ్ల నిర్మాణం ప్రారంభించాను.నీరు, రోడ్లు, కరెంటు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాం.300, 365,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేపట్టాం. 7.50 లక్షల ఇళ్లు నాడు పేదలకు మంజూరు చేశాం. మొత్తం ఇళ్ల నిర్మాణంపై 30 వేల కోట్లు ఖర్చు చేశాం అని చంద్రబాబు వివరించారు. మంజూరు చేసిన టిడ్కో ఇళ్లలో 3.15 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. పేదలకు ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తామనినాడే చెప్పాం. 40 నుంచి 60 అడుగుల రోడ్ల తో టిడ్కో ఇళ్ల ప్రాంగణాలు డిజైన్ చేశాం అని చెప్పారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఒక సెంటు స్థలం ఇస్తామంటున్నారు. 12 అడుగుల రోడ్డు మాత్రమే జగన్ చెప్పిన కాలనీల్లో రోడ్డు వస్తుంది. ఈ రోడ్డుపై రెండు వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది అన్నారు. టిడ్కో కాలనీల్లో సిమెంటు రోడ్లు వేశాం. పార్కులు కట్టాం. డ్రైనేజి, అంగన్ వాడి సెంటర్ లు ఏర్పాటు చేశాం. ఆస్తి విలువ పెంచాలని చూశాం. గ్రానైట్ రాళ్లతో కిచెన్, వాష్ ఏరియా, ట్యాప్ లు ఉండేలా వసతులు కల్పించాం. మీ ఇంటికి ఏ కలర్ వేసుకోవాలనో ఆ ఛాయిస్ కూడా మీకే ఇచ్చాం. గవర్నమెంట్ కలర్ వేస్తే గవర్నమెంట్ ఇల్లు కట్టిచ్చినట్లు అవుతుంది. మీ ఇల్లు కాబట్టి మీకు నచ్చిన కలర్ వేసుకోవచ్చు అని చెప్పాం. మీ అభిప్రాయాలు గౌరవించాం అని వివరించారు. మనం కట్టిన ఇళ్లకు రంగులు వేసుకుని జగన్ దిష్టిబొమ్మల్లా పెట్టాడు. ఆనాడు లక్షా 50 వేలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇచ్చాం. కేంద్రం లక్షా 50 వేలు ఇచ్చింది. ఈ 3 లక్షలు కాకుండా కామన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కి నిధులిచ్చామన్నారు. మంచి ఇళ్లు ఈ సైకో సీఎం వచ్చి చెడగొట్టాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్లు పెట్టాం. వన్ టైమ్ సెటిల్ మెంట్ అని దానికి కూడా డబ్బులు కట్టించుకున్నాడు అని చెప్పారు. ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క ఇంటికి కూడా ప్రణాళిక తయారు చేయలేకపోయాడు. నాలుగేళ్లలో 5 ఇళ్లు కట్టాడు. జగన్ ఉండే ఇంటిలోనేమో వంద గదులు ఉండాలి. ఊరికో ప్యాలెస్ కావాలి. పేదవాలికిమంచి ఇల్లు ఉండకూడదా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## వడ్డెర్లకు చంద్రన్న భీమా పథకం అమలు

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ ఆధారంగా వడ్డెర్లకు న్యాయం చేస్తాం. వడ్డెర్లకు చంద్రన్న బీమా పథకాన్ని అమలుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నంద్యాల నియోజకవర్గం జూలపల్లిలో వడ్డెర కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎపి విభాగం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏపీలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారు. గనులు, భవన నిర్మాణ రంగంలో కార్మికులుగా, ట్యాంకులు, బావులు, ఆనకట్టలు, రైల్వే వంతెనల నిర్మాణం, వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నారు. 1970వరకు వడ్డెరలు ఎస్టీలుగా ఉండేవారు. ఆ తర్వాత బీసీ-ఏ జాబితాలో చేర్చారు. అనంతరామన్ కమిషన్ వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యనందించాలని నివేదిక ఇస్తే దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యనందించాలి. వడ్డెరలకు ప్రమాద బీమా కూడా లేదు. బీమా సౌకర్యం కల్పించాలి. టీడీపీ అధికారంలోకి వచ్చాక వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి. 45ఏళ్లు దాటిన వడ్డెరలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి. వడ్డెర కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆదుకోవాలి. వడ్డె ఓబన్న జయంతిని ప్రతియేటా అధికారికంగా నిర్వహించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక వడ్డెర్లతో అన్ని కులవృత్తుల వారు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. వడ్డెర్ల ఉపాధికి ఎన్టీఆర్ హయాంలో క్వారీలు కేటాయిస్తే, జగన్ ప్రభుత్వం వచ్చాక కొందరు వైసిపీ నేతలు ఆ క్వారీలను కూడా స్వాధీనం చేసుకున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వడ్డెర్లకు ఆదరణ పథకం ద్వారా అధునాతన పనిముట్లు అందజేస్తాం. 2018లో మొట్టమొదటిగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పటుచేసి రూ.147 కోట్ల రూపాయలు కేటాయించాం. వైసిపి ఎటువంటి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసింది. వడ్డె ఓబన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

## కేసి కెనాల్ నుంచి నాగమ్మ చెరువుకు నీరందిస్తాం

### నారా లోకేష్ హామీ



టీడీపీ అధికారంలోకి వచ్చాక కెసికెనాల్ నుంచి నాగమ్మ చెరువుకు నీరు అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం చింతకుంట్ల గ్రామ రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. నంద్యాల మండలం కానాల గ్రామంలోని నాగమ్మ చెరువు నుండి 40ఏళ్లుగా తూము ద్వారా హైస్కూల్ కొట్టాల, చింతకుంట్ల, పసురపాడు గ్రామాలకు సాగు,తాగు నీరు అందుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ తూము అనధికారంగా ఉందని చెప్పి కోర్టు ద్వారా మూసివేయించారు. దీంతో 4గ్రామాలకు తాగు, సాగు నీరు లేక ప్రజలు, రైతులు విలవిల్లాడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కెసి కెనాల్ నుండి నాగమ్మ చెరువుకు ఒక తూము ఏర్పాటు చేయాలి. నాగమ్మ చెరువు నుండి తూమును తెరిపించి మా గ్రామాలకు న్యాయం చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రశాంతంగా జీవించకూడదన్నది ముఖ్యమంత్రి జగన్ సిద్ధాంతం. లేనిసమస్యలను సృష్టించి వివిధ వర్గాలను ఇబ్బందులు పెట్టి జగన్ రాక్షసానందం పొందుతున్నారు. నాగమ్మ చెరువుపై ఆధారపడిన గ్రామాలకు సాగు, తాగునీరు ఇచ్చి ఆదుకుంటాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

## రాయపాడు, పరిసర గ్రామాలకు సురక్షిత త్రాగునీరు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే రాయపాడుతో సహా కుందూ నది పరిసర గ్రామాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురు వారం రాయపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసిన సంశ్యాలు విన్నవించారు. మా గ్రామం పక్కన ఎన్.హెచ్.544డి అనంతపురం టు అమరావతి రోడ్డు ఉంది. వర్షాలు వచ్చినప్పుడు కుందూనది బ్రిడ్జి మీద రాకపోకలు నిలిచిపోతున్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక కుందూనదిపై బ్రిడ్జి నిర్మించాలి. మా గ్రామంలో వేసవికాలంలో కుందూనది నీరు కలుషితమవుతోంది. ఈ నీరు తాగడం వల్ల చర్మవ్యాధులు సోకుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి రక్షితనీరు అందించేలా చర్యలు తీసుకోండి. అనివారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. నంద్యాల పరిసరాల్లో కుందూనది పక్కనే ఉన్నప్పటికీ ప్రజలు గుక్కెడు నీటి కోసం ఇబ్బంది పడటం విచారకరం. టిడిపి అధికారంలోకి రాగానే కుందూనది శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి తీరప్రాంత ప్రజల సమస్యను పరిష్కరిస్తాం.నేషనల్ హైవే అధికారులతో చర్చించి కుందూనదిపై బ్రిడ్జి నిర్మించి, రాకపోకల సమస్యను పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# పెండింగ్ ప్రాజెక్ట్‌లన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. జగన్ చేతగానితనాన్ని వాతావరణం పై తోసేసి రైతులకు అన్యాయం చేసారు అని లోకేష్ ఆరోపించారు. టిడిపి హయాంలో జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్ ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరిగింది. సేంద్రియ వ్యవసాయం కోసం టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్ని వ్యవస్థలను వైసిపి నాశనం చేసింది.పెట్టుబడి తగ్గించాలి అనే ఉద్దేశంతోనే జీరో బడ్జెట్ న్యాచురల్ ఫ్యార్మింగ్ ని ప్రోత్సహించాం. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల రేట్లు తగ్గించి వ్యవసాయ అనుబంధ రంగాలను కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం అని వివరించారు. టిడిపి హయాంలో పాడి రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాం. ఇప్పుడు జగన్ కనీస సాయం అందించడం లేదన్నారు. వైసిపి నాయకులు రైతుల భూములు లాక్కుంటున్నారు. మంత్రి బుగ్గన నియోజకవర్గం లో రైతు రవికి అన్యాయం జరిగితే కనీసం స్పందించలేదు. బుగ్గన అనుచరులే రైతులపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. రవికి టిడిపి అండగా ఉంటుంది. రాబోయేది టిడిపి ప్రభుత్వమే మీ భూమి మీకు ఇచ్చే బాధ్యత నాది. అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. రైతులను వైసిపి ప్రభుత్వం నిత్యం అవమానపరిస్తుంది. ధాన్యం కొనమని అడిగితే ఎర్రిపప్ప అని తిట్టి ఒక మంత్రి రైతులను అవమానించారన్నారు. టిడిపి హయాంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం 11,700 కోట్లు ఖర్చు చేసాం. వైసిపి హయాంలో కనీసం టిడిపి చేసిన దాంట్లో 10 శాతం కూడా ఖర్చు కూడా చెయ్యలేదు. కర్నూలు నుండి వలసలు వెళ్తున్న



వ్యవసాయ కూలీలతో మాట్లాడిన తరువాత నాకు బాధ కలిగింది. టిడిపి హయాంలో నీటిని సమర్థవంతంగా వాడుకోవడం కోసం 7 లక్షల పంట కుంటలు కూడా తవ్వాం. గోదావరి, కృష్ణా , పెన్నా అనుసంధానం ప్రక్రియ ప్రారంభించింది టిడిపి. మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తి చేస్తాం అని లోకేష్ వెల్లడించారు. పాలిచ్చే ఆవు వద్దనుకొని తన్నే దున్నపోతు ని తెచ్చుకున్నారు. టిడిపి హయాంలో 50 వేలు లోపు ఉన్న రుణాలు అన్ని ఒక్క సంతకంతో రద్దు చేసాం. భూసార పరీక్షలు, మైక్రో న్యూట్రియెంట్స్, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్, గిట్టుబాటు ధర, వ్యవసాయ పరికరాలు,రైతు రథాలు అందించాం. జగన్ పాలనలో గిట్టుబాటుధర లేదు, రూ.3500 ధరల స్థిరీకరణ నిధి అన్నాడు. ఆనిధి ఎక్కడికి పోయింది, ఇన్స్యూరెన్స్ లేదు, రైతు రుణాలు ఇవ్వడం లేదు, వ్యవసాయం చెయ్యడానికి పరికరాలు, యంత్రాలు ఇవ్వడం లేదు. ఎన్నికల ముందు రైతు భరోసా రూ.12,500 ఇస్తాను అని చెప్పి ఇప్పుడు కేవలం రూ.7,500 మాత్రమే ఇస్తున్నారు. ఒక్కో రైతుకి రూ.25 వేలు మోసం చేశాడు జగన్. ప్రతి ఏడాది గిట్టుబాటు ధరలు ప్రకటిస్తాం అని హామీ ఇచ్చి మోసం చేశాడు జగన్ అని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో సబ్సిడీ లో డ్రిప్ ఇరిగేషన్ అందించాం. జగన్ ఏకంగా డ్రిప్ ఇరిగేషన్ ఎత్తేశాడు అని విమర్శించారు. టిడిపి హయాంలో హార్టికల్చర్ కి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ లో ఏ జోన్ లో ఎటువంటి పంటలు వెయ్యాలో అధ్యయనం చేసి రైతులకు సహకారం అందిస్తాం అని లోకేష్ చెప్పారు. జగన్ పాలనలో అన్ని హాలిడేలే. క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, ఆక్వా హాలిడే లే మిగిలాయన్నారు. టిడిపి హయాంలో నేరుగా ఉపాధి హామీని అనుసంధానం చేసే అవకాశం లేకపోయినా హార్టి కల్చర్, పంట కుంటలు ఇతర అంశాల్లో ఉపాధి హామీ ని అనుసంధానం చేసామని చెప్పారు. ఇప్పుడు జగన్ రాయలసీమ రైతుల మెడకి మీటర్ల పేరుతో ఉరి తాడు వేస్తున్నాడు. ఇది గ్యాస్ సబ్సిడీ లాంటిదే. మోటార్లకు మీటర్లు పెట్టడానికి అంగీకరిస్తే ఇక మీరు నెల నెలా బిల్లు కట్టాల్సిన పరిస్థితి వస్తుంది. మీటర్లు బిగించి రైతుల పేరుతో అప్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాడు జగన్ అని హెచ్చరించారు. వరి, పత్తి, వేరు శనగ, జొన్న, మిరప, పసుపు, మినుములు వేసే రైతుల కష్టాలు అన్ని నేను తెలుసుకున్నాను. కోల్డ్ స్టోరేజ్ లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చెయ్యడం తో పాటు, పంట అమ్ముకోవడం కోసం మార్కెట్ ఏర్పాటు, గిట్టుబాటు ధర కల్పిస్తాం అని లోకేష్ రైతులకు హామీ ఇచ్చారు.

## పసురపాడు, శ్రీరామ్ నగర్ సమస్యలు పరిష్కరిస్తాం

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే పసురపాడు, శ్రీరామ్ నగర్ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నంద్యాల నియోజకర్గం పసురపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. పసురపాడు నుంచి మిట్నాల రస్తా బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.పసురపాడులో తాగునీటి సమస్య పరిష్కరించాలి. పసురపాడు నుంచి వెళ్లే రస్తాను కొందరు ఆక్రమించారు. ఆక్రమణలు తొలగించి రహదారి ఏర్పాటుచేయాలి. పసురపాడు జిల్లెల రస్తా బిటి రోడ్డు ఏర్పాటుచేయాలి. పసురపాడు నుంచి ఆంజనేయస్వామి గుడివరకు సిసి రోడ్డు నిర్మించాలి. ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మించాలి. జిల్లెల నుంచి పసురపాడు కెసి కెనాల్ తూము ఏర్పాటుచేయాలి. శ్రీరామ్ నగర్ లో కెసికెనాల్ రోడ్డు జిల్లెల రస్తా నిర్మించాలి. శ్రీరామ్ నగర్ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నందున, మీరు అధికారంలోకి వచ్చాక రోడ్లు నిర్మించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. గ్రామపంచాయితీలకు చెందిన రూ.8660 కోట్లను దొంగిలించిన దొంగ ప్రభుత్వమిది. టిడిపి హయాంలో గ్రామాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చాం. రాష్ట్ర చరిత్రలో ఇదివరకెన్నడూ లేనివిధంగా 25వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించాం. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లు, రస్తాల నిర్మాణం చేపడతాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.

## రాజయ్య కుటుంబానికి టిడిపి రూ.10 లక్షల సాయం

### ఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించిన చంద్రబాబు

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సందర్భంగా యర్రంగొండపాలెం పర్యటనలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వాహనశ్రేణిపై జరిగిన వైసీపీ గూండాల రాళ్ల దాడిలో గాయపడి మృతి చెందిన టీడీపీ కార్యకర్త రాజయ్య కుటుంబ సభ్యుల్ని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఫోన్ లో పరామర్శించారు. రాజయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా రాజయ్య పార్టీకి చేసిన సేవలు కొనియాడారు. పార్టీ తరపున రూ. 10 లక్షల పరిహారం ప్రకటించారు. పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని అధైర్యపడొద్దని రాజయ్య కుటుంబ సభ్యులకు చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.

## టిడిపి అధికారంలోకి రాగానే కుందూనది జలశుద్ధి

### నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే కుందూ నది విస్తరణ, జలశుద్ధి కార్యక్రమాన్ని చేపడతాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం నంద్యాల సమీపంలోని కుందూనది పరివాహక ప్రాంత ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. కుందూనదిలో పూడిక తీత, విస్తరణ, జలశుద్ధి కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలి. నదీపరివాహక ప్రాంతం ప్రజలు, రైతులకు ఉపయోగపడేలా నదిని అభివృద్ధి చేయాలి. కుందూనదిపై దొరాశి,



రాజోలిబండ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి రైతులను ఆదుకోవాలి. నంద్యాల పట్టణం డ్రైనేజీని కుందూనదిలో కలపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. ఎస్పీవై రెడ్డి ఆగ్రోస్, ఇతర పరిశ్రమల కలుషిత వ్యర్థాలను నదిలో కలవకుండా చర్యలు తీసుకోవాలి. నదిపై రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ అండ్ కో కు నదుల్లో ఇసుకపై ఉన్న శ్రద్ధ పరీవాహక ప్రాంత ప్రజలపై లేదు. నదులు , ప్రాజెక్టుల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. పరిశ్రమల వ్యర్థాలు, మురుగునీరు నదిలో కలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. కుందూనదిని పరీవాహక ప్రాంత ప్రజలు, రైతులకు మేలుకలిగే విధంగా తీర్చిదిద్దుతాం.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతులకు అండగా నిలబడతాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ప్రజలే నా ధైర్యం .. బెదిరిస్తే భయపడను



(మొదటి పేజి తరువాయి)

స్కాం. సెటిల్మెంట్లలో నెంబర్ వన్. సేవల్లో మాత్రం లాస్ట్ అని విమర్శించారు. జగన్ కి పేదవాడు అంటే పడదు. పేదవారితో వెటకారం చేస్తాడన్నారు. ఆయన వేసుకునే చెప్పులు, తాగే నీళ్ళు, వేసుకొనే చొక్కా చాలా ఖరీదైనవని చెప్పారు. దేశంలో అందరి ముఖ్యమంత్రుల కంటే ధనవంతుడు జగన్. రూ. 508 కోట్ల రూపాయల ఆస్తులు అఫీషియల్ గా డిక్లేర్ చేశారనితెలిపారు. జగన్‌ది రైతువ్యతిరేక ప్రభుత్వం. వివేకా హంతకులను కాపాడటానికి నానా యాతన పడుతున్నాడు. తాను ఎక్కడికి వెళ్లినా అన్ని వర్గాల ప్రజలు ఎనలేని ఆదరాభిమానాలు చూపుతున్నారని, వారి ఆదరాభిమానాలు మరువలేనివని, టీడీపీకి మద్దతుగా యువత ముందుకు రావడం సంతోషదాయకమని చంద్రబాబు పేర్కొన్నారు. యువత అంతా కలిసి పేటీఎం తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఇంటి పన్ను పెరిగిందా లేదా? రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగాయా లేదా? బటన్లు నొక్కడంవలన ప్రయోజనం లేదు. జగన్ నొక్కేది బటన్ నొక్కుడు కాదు బటన్ బొక్కుడు. పది రూపాయలు ఇచ్చి రూ.100లు లాక్కుంటున్నాడు. జగన్ ది పేదల ప్రభుత్వం కాదు. పేదలను దోచే ప్రభుత్వం. ఈ విషయాన్ని ఆడబిడ్డలు ఆలోచించాలి అని కోరారు. ఆడవాళ్లు వంటగదిలోకి వెళితే సైకో ముఖ్యమంత్రి గుర్తుకొస్తాడు. ఒకప్పుడు ఉల్లిపాయలు కట్ చేస్తే కళ్ళల్లో నీరు వచ్చేవి. నేడు వంటగదిలోకి వెళ్లి గ్యాస్ సిలిండర్ను చూసినా, నిత్యవసర వస్తువులు చూసినా కళ్ళ నీళ్లు వచ్చే పరిస్థితి ఉంది. అందుకే నేను బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ప్రారంభించాను అని చంద్రబాబు వివరించారు. బుద్ధిలేని ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదు. సిగ్గు లేకుండా బాదుడే బాదుడు బాదుతున్నాడు.ప్రజలందరిలో చైతన్యం రావాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కరెంటు రేట్లు పెంచాడు. ఇది మోయలేని భారం. 2014లో కరెంటు కొరత ఉండగా అధిగమించి మిగులు కరెంటు సాధించాం. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా కరెంటు రేట్లు పెంచలేదు. కరెంటు రేట్లు పెంచకుండా మిగులు కరెంటును సాధించాం. సమర్థవంతమైన పాలనను ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా అవినీతి ఉంది. ఈ ప్రభుత్వంలో దోపిడీ తప్ప ఇంకొకటి లేదు. ఒకపక్క అసమర్థత మరో పక్క అవినీతి. ఇది పేదవారి పట్ల శాపంగా మారింది. ఇది సెంట్రలైజ్డ్ కరప్షన్ అని విమర్శించారు. బ్రాందీ బాబుల పైన కన్నేసి వారిని దోచుకుంటున్నాడు. రాష్ట్రంలో కేంద్రీకృతమైన అవినీతి జరుగుతోంది. దీనికి నాయకుడు జగన్మోహన్ రెడ్డి. ఒకప్పుడు 60 రూపాయలకు లభించే మద్యం మందు బాటిల్ ఇప్పుడు రూ.200 అయిపోయింది. ప్రస్తుతం బూమ్ బూమ్, జే బ్రాండ్లు, హోల్సేల్ డిస్ట్రిబ్యూషన్, అన్ని బ్రాండ్లు జగన్ వే. ఏ షాపులో గాని ఫోన్ పే, గూగుల్ పే, పేటియం లు లేవు. కిరాణా కొట్లు, తోపుడు బండ్లు అన్నింటిలో గూగుల్ పే, ఫోన్ పే లు ఉన్నాయి.మద్యం షాపుల్లో మాత్రం లేకపోవడం ఏమిటి? ఇది చిదంబర రహస్యం అని ప్రశ్నించారు. మీరు కట్టే డబ్బుల్లో వాటా తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతోంది. ముఖ్యమంత్రి ప్రజల రక్తాన్ని తాగుతున్నాడు. మీ ఆరోగ్యంతో ఆడుకుంటున్నాడు. ఇలాంటి ముఖ్యమంత్రి అవసరం లేదు. వేల కోట్ల రూపాయలు దోచేస్తున్నాడు. ఇదే సెంట్రలైజ్డ్ కరప్షన్ అని చంద్రబాబు ఆరోపించారు. ఉచిత ఇసుక రద్దు చేసి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశారు. ఇసుక దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిడిపి హయాంలో ఇసుక బాగా దొరికేది. ప్రస్తుతం లారీ ఇసుక రూ.70,000 పలుకుతోంది. జిల్లాకు నెలకు 25 వేల కోట్లు 13 జిల్లాలు కలిపి 320 కోట్లు తాడేపల్లి కొంపకు పోతోంది. ఇది సెంట్రలైజ్డ్ కరప్షన్ అవునా? కాదా? అని ప్రశ్నించారు. గ్రానైట్, ఇసుక, పొలాలలోని మట్టి, లాటరైట్ అన్ని ఖనిజ సంపదల మీద జగన్ బృందం పెత్తనం చెలాయిస్తోంది. ఒకప్పుడు సీనరేజ్ కట్టి ఎక్కడికక్కడ తీసుకుపోయేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఈ ముఖ్యమంత్రి సెంట్రలైజ్డ్ కరప్షన్ కు శ్రీకారం చుట్టారు.



చెక్పోస్టులు పెట్టారు. పొలం నుంచి మీ ఇంటికి మట్టి రావాలంటే డబ్బు కట్టాల్సిందే అని ఆరోపించారు. పొలం నీది, మట్టి నీది వాటిపై ముఖ్యమంత్రి పెత్తనం ఏంటి? అని ప్రశ్నించారు. వైసీపీ మాఫియా పెట్రేగిపోతోంది. అవినీతి, అసమర్థ ప్రభుత్వం ఇది. మీరంతా బలైపోతున్నారు. దోచుకునేది జగన్. సైకో ముఖ్యమంత్రి తప్ప మరెవరో కాదు అని ధ్వజమెత్తారు. నా మీటింగులకు ప్రజలు తండోపతండాలుగా ప్రజలువస్తున్నారు. సంఘీభావాన్ని తెలుపుతున్నారు. ఈ ముఖ్యమంత్రికి కళ్ళు కుట్టి జీవో నెంబర్ వన్ తెచ్చాడు. 45 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నాను. రోడ్ షోలు పెట్టాం, రోడ్డులోనే మీటింగులు పెట్టాం. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేశాం. ప్రజాస్వామ్య స్ఫూర్తిని తీసుకొచ్చాం. అలాంటిది జీవో నెంబర్ ఒకటి తీసుకొచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూశాడు. కోర్టు మొట్టికాయలు వేసింది. ఈ సైకో ముఖ్యమంత్రికి భయపడకూడదు.మీటింగులు పెట్టడం మానేయకూడదు అని చంద్రబాబు సూచించారు. సాక్షి పక్షి సజ్జల, సజ్జలకు రాజకీయం అంటే తెలియదు. అటువంటి వ్యక్తి కారుకూతలు కూస్తుంటాడు. ఎమ్మెల్యే కాలేదు అలాంటివాడు ఉపన్యాసాలు ఇస్తున్నాడు, తోక జాడిస్తే కట్ చేస్తా అని చంద్రబాబు హెచ్చరించారు. జాగ్రత్త. ప్రజాస్వామ్యం అంటే తమాషా కాదు. బెదిరించడం కాదు. సైకోలు బెదిరిస్తే పారిపోకూడదు. సైకోలకు వింత ప్రవర్తన ఉంటుంది. మనల్ని బెదిరిస్తారు. మనం బాధపడితే ఆనందపడతారు. అలాంటి సైకోలకు బుద్ధి చెబుదాం అని పిలుపునిచ్చారు. ఎంపీ రఘురామకృష్ణంరాజుని పోలీసులు తీసుకెళ్లి రాత్రంతా కొట్టారు. వీడియోలు తీసి ముఖ్యమంత్రికి చూపారు. ముఖ్యమంత్రి ఆనందపడ్డాడు. డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే పిచ్చోడిని చేసి చంపారు. ఇది న్యాయమా? నేను ఇంట్లో ఉండి బాదుగ కడుతుంటే అర్థం పర్థం లేకుండా నోటీసులు పంపారు అని విమర్శించారు. రాజధాని నిర్మాణం కోసం ఇచ్చిన భూముల్ని అమ్మాలని విశ్వ ప్రయత్నాలు చేశాడు. ప్రయత్నాలు చేసి చివరకు మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకంగా వ్యవహరించాడు. ఒకే ప్రాంతంలో వెయ్యి ఎకరాలు సేకరించి మనిషికి సెంటు ఇస్తాడట. పేదవారికి 5 పర్సెంట్ జాగా ఇవ్వాలి అన్నారు. సంక్షేమ పథకాలకు నాంది తెలుగుదేశం. రెండు రూపాయలకు కేజీ బియ్యం, పక్కా ఇళ్ల నిర్మాణం, అన్నా క్యాంటీన్ లు, విదేశీ విద్య ఏమైంది? చంద్రన్న బీమా ఏమైంది? పెళ్లి కానుక ఏమైంది? సంక్రాంతి కానుక ఏమైంది? వందల సంక్షేమ కార్యక్రమాల్ని రద్దు చేశారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ పట్టణాల్లో ఒక్కొక్కరికి రెండు సెంట్లు భూమి ఇచ్చింది. ప్రస్తుతం జగన్ ఒక సెంటు ఇస్తానంటున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇచ్చాం. జగన్ ఇచ్చేది ఒక సెంటు భూమి. ఇల్లు కట్టుకోవాలంటే కనీసం మూడు సెంట్లు భూమి అవసరం. ఇచ్చే ఒక సెంటు సమాధికి సరిపోతుంది.పేదవాడి మీద ప్రేమ ఉంటే మూడు సెంట్లు ఇవ్వాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రూ.40 వేల కోట్ల భూదోపిడి జరిగింది. ఇసుక మాఫియా ప్రతి సంవత్సరం పదివేల కోట్లు. రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు అధికమయ్యాయి. గంజాయి అమ్మకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పేదల జీవితాలను నాశనం చేశాడు. యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదుగానీ గంజాయి మాత్రం ఫుల్ గా ఇస్తున్నాడు అని చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రంలో మైనింగ్ మాఫియా పెట్రేగిపోతోంది. సిమెంటు మాఫియాతో రూ.12 వేల కోట్లు దోచుకున్నారు.సెంటు పట్టా పేరుతో 7వేల కోట్లు కొట్టేశాడు. రేషన్ బియ్యం రీసైకిలింగ్ జరుగుతోంది. దీని వల్ల 7,000 కోట్లు, ఎర్రచందనం మాఫియాతో రు 7 వేల కోట్లు, లేపాక్షి హబ్ కింద కోట్లాది రూపాయలు తాడేపల్లి కొంపకు చేరుతోంది అని ధ్వజమెత్తారు.





# ఆస్ట్రేలియా వీధుల్లో టిడిపి జెండా రెపరెపలు





తెలుగుజాతి పౌరుషాన్ని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, ప్రపంచం నలువైపులా చాటి చెప్పిన మహనీయుడు,అన్న విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరాముని శత జయంతి ని పురస్కరించుకొని దక్షిణ ఆస్ట్రేలియా లోని అడిలైడ్ నగరం లో స్థానిక ఎన్నారై టీడీపీ సెల్ ఆధ్వర్యంలో వినూత్నమైన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రెండు గంటలు పైగా అడిలైడ్ నగర వీధుల్లో ఉత్సాహంగా సైకిల్‌ని తొక్కుతూ నగరం అంతా ప్రపంచంలో తెలుగువారికి గుర్తింపు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ విశిష్టను చాటి చెబుతూ... తెలుగుదేశం జెండాలు చేతబూని,ఎన్టీఆర్, పార్టీ పాటలు తో జోహార్ ఎన్టీఆర్.. జై తెలుగుదేశం, జై బాలయ్య నినాదలు తో హోరుఎత్తిం చారు. స్థానికులు (ఆస్ట్రేలియన్స్) సైతం ర్యాలీగా వెళ్తున్న తెలుగుదేశం అభిమానులు ను చూస్తూ, ఉత్సాహం గా చేతులు ఊపుతూ, తమ ఫోన్లలో ఫోటో లు వీడియో లు తీసుకుంటూ ఉత్సాహంగా కనిపించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారై టీడీపీ సభ్యులు మాట్లాడుతూ మే 28న అడిలైడ్ నగరంలో శక పురుషుడికి శత వసంతాలు పండుగ ఘనంగా నిర్వహించబోతున్నాం అని అందులో భాగంగా ఈ వినూత్నమైన సైకిల్ ని తొక్కుతూ శత జయంతి పండుగ ముఖ్య ఉద్దేశాన్ని తెలపడమే కాకుండా ఎన్టీఆర్ విశిష్టత, ఖ్యాతి స్థానికులు కు తెలియ చెప్పాలి అనే ఉద్దేశంతో నగరంలో ర్యాలీ చేప్పటామని తెలిపారు. మే 28న నందమూరి కుటుంబసభ్యులు, బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి, చిన్న కుమార్తె తేజస్విని పాల్గొంటున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.




# అమెరికాలో ఎన్టీఆర్ శతజయంతి ఏర్పాట్లపై సమీక్ష

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా సన్నాహక సమావేశం మరియు ఏర్పాట్లను తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా సుమారు 2000 పైబిలుకు అన్న గారి అభిమానులు, కుటుంబ సమేతంగా పాల్గొంటారని, ఆ మహనీయుని స్మరించుకొని, సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరుతూ .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, గౌరవ అతిథులుగా జయరాం కోమటి, మన్నవ సుబ్బారావు హాజరు కాబోతున్నారని తెలిపారు. ఒక తరం గుండెల్లో కొలువైన దేవుడు.. మరో తరం ఆత్మ గౌరవం తట్టి లేపిన ప్రజా నాయకుడు .. నేటి తరానికి సమాజ శ్రేయస్సును పాటించాలని నిత్యం గుర్తుచేసే శత వసంతాల శకపురుషుడు అని, ఆయన ఆదర్శాలను, జీవితకాలం పాటించిన ప్రమాణాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగా పాటించాలని.. అందుకే సుదూర ప్రాంతాలలో ఉన్న ఆయన జన్మదిన పండుగను





జరుపుకొని, ఆయన ఆశయాలకు పునరంకితమవ్వాలని అశేష అన్నగారి అభిమానుల సమక్షంలో, సహకారంతో ఈ కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహిస్తామని పలువురు అభిప్రాయపడ్డారు.

స్వతహాగా భోజన ప్రియుడైన అన్న గారి శత జయంతి కార్యక్రమంలో .. విదేశాలలో మొదటి సారిగా అచ్చమైన 100 రకాల తెలుగింటి సంప్రదాయ వంటకాలను సిద్ధం చేసి హాజరయ్యే అభిమానులకు, మహిళలకు, చిన్నారులకు అందించి ఈ కార్యక్రమం ఒక చిరకాల జ్ఞాపకంగా తెలుగు వారి మదిలో మిగిలిపోవాలని నిర్వాహకులు ముందుకు సాగుతున్నారు.. ఈ కార్యక్రమంలో సుధీర్ కొమ్మి,అనిల్ ఉప్పలపాటి, యశస్వి బొద్దులూరి, సాయి బొల్లినేని,కార్తీక్ కోమటి, భాను మాగులూరి, రవి అడుసుమిల్లి, యలమంచిలి చౌదరి, యువ సిద్దార్థ్ బోయపాటి తదితరులు పాల్గొన్నారు..

# పెద్దిరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి!

## - టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి డిమాండ్

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యావరణ నియమాలు ఉల్లంఘించి మూడు రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టిన డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పుంగనూరు పరిశీలకుడు డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పుంగనూరు నియోజక వర్గంలోని అవులపల్లి, నేతిగుంట పల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ముదినేడులో చేపట్టిన రిజర్వాయర్ల పనుల్లో పర్యావరణ ఉల్లంఘనకు గాను సుప్రీం కోర్టు బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి 25 కోట్ల రూపాయలు జరిమానా విధించిందని చెప్పారు. ఈ సొమ్మును ఎనిమిది వారాల్లో కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబి) జమ చేయాలని ఆదేశించినదని తెలిపారు. ఈ మూడు రిజర్వాయర్ల పనుల్లో అతిక్రమణలు, పర్యావరణ ఉల్లంఘనలపై గుత్తా గుణశేఖర్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) చెన్నై బెంచిని ఆశ్రయించారని చెప్పారు. పిటిషన్ విచారించిన ఎన్జీటీ రాష్ట్ర జలవనరుల శాఖకు 100 కోట్ల జరిమానా విధించడంతో పాటు పనులు నిలిపివేయాలని ఈ నెల 11వ ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిందని, బుధవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు జరిమానాను 25 కోట్లకు సవరించిందని తెలిపారు. అయితే పనుల నిలిపివేతపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. ఈ నేపథ్యంలో తన స్వార్థం కోసం ప్రభుత్వాన్ని, అధికారులను పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తప్పుదారి పట్టించారని స్పష్టం అవుతున్నదని పేర్కొన్నారు. 3.5 టీఎంసిల సామర్థ్యం ఉన్న అవులపల్లి ప్రాజెక్టుకు 2.5 టీఎంసిలకే అనుమతులు తీసుకున్నారని తెలిపారు. అటవీ శాఖ, కేంద్ర జల సంఘం, భూకంపం ప్రమాదాలను నిర్దేశించే సంస్థ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దిరెడ్డి తన స్వలాభం, కమీషన్ల కోసం అడ్డదారుల్లో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేలా అధికారులపై వత్తిడి తెచ్చారని



ఆరోపించారు. ఇలాంటి అవకతవకలు జరుగుతున్నా సీఎం జగన్ పట్టించుకోక పోవడం దురదృష్టకరం అన్నారు. దీనిపై శాఖల శాఖల మంత్రి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి వివరణ ఇవ్వాలని సుధాకర్ రెడ్డి కోరారు.

# ఇళ్లస్థలాల ముసుగులో జగన్ కుట్రలు: పట్టాభి

అత్యున్నతన్యాయస్థానం సుప్రీంకోర్టు నిన్న జగన్ రెడ్డి రాజకీయకుట్రను బయటపెట్టిందని. రాజధానిలో పేదలకు ప్రభుత్వంఇచ్చే ఇళ్లపట్టాల చెల్లుబాటు, గౌరవన్యాయస్థానం తుది తీర్పుకి మాత్రమే లోబడి ఉంటుందని చాలాస్పష్టంగా చెప్పిందని. ప్రభుత్వమిచ్చే ఇళ్లపట్టాల తాలూకా స్థలాన్ని తాకట్టుపెట్టడానికి, రుణంపొందడానికి, అమ్ముకోవడానికి కూడా ఎలాంటి హక్కులు ఉండవని సుప్రీంకోర్టుచెప్పిందని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ

ఇళ్లస్థలాలపేరుతో జగన్ రెడ్డి ఎలాంటిఉపయోగంలేని చిత్తుకాగితంతో సమానమైన పట్టాలను పేదలకు ఇస్తున్నాడని సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో తేలిపోయింది. ప్రజారాజధాని అమరావతి అందరిదీ అన్న ఉద్దేశంతో చంద్రబాబుగారు సీఆర్డీప చట్టంలోనే 2014 డిసెంబర్లో 5శాతం భూమిని పేదలనివాసానికి కేటాయిస్తూ, దేశంలో ఏముఖ్యమంత్రి చేయని గొప్పపనిచేశారు. "ఇళ్లస్థలాల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి ఉపయోగంలేని. చిత్తుకాగితంతో సమానమైన పట్టాలను పేదలకు ఇచ్చేప్రయత్నం చేస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో తేలిపో యింది. వైసీపీనేతలు. మంత్రులు చాలామంది జగన్ రెడ్డికి మాత్రమే పేదలపై అమితమైన ప్రేమాభిమానాలు ఉన్నట్లు. ఆయనేపేదలకు న్యాయంచేస్తున్నట్టు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని, జగన్ రెడ్డిని ఒకటేసూటిగా అడుగుతున్నాం. డిసెంబర్30. 2014న తీసుకొ చ్చిన సీఆర్డీప చట్టంలో అప్పటిముఖ్యమంత్రి చంద్రబాబుగారు చాలాస్పష్టంగా సెక్షన్ 53 (డీ)లో రాజధాని నిర్మాణానికి సమీకరించిన మొత్తంభూమిలో 5శాతంభూమిని పేదల గృహ నిర్మాణానికి కేటాయించాలని పొందుపరిచారు. దేశచరిత్రలో ఏరాష్ట్రరాజధానికి సంబంధించి లేని గొప్పసౌకర్యాన్ని పేదలకు కల్పిస్తూ చట్టంలోపెట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మాత్రమే. దేశంలో ఏ రాష్ట్రరాజధానిలో అయినా, ఏప్రభుత్వమై నా. ఏముఖ్యమంత్రి అయినా పేదలనివాసానికి ఇంతశాతంభూమి కేటాయించారా? దాని కోసం ప్రత్యేకంగా చట్టంచేశారా? ఎవరూచేయలేదు. అలాచేసిన ఏకైకముఖ్యమంత్రి దేశంలో చంద్ర బాబు ఒక్కరే. ఎందుకంటే ఆయన కలలుగన్న ప్రజారాజధాని అమరావతి అందరిదై ఉండాలి. అందరూ దానిలో సంతోషంగా ఉండాలని భావించే. 2014 డిసెంబర్లోనే పేదల ఇళ్ల కోసం 5శాతం భూమిని కేటాయించారు. దటీజ్ చంద్రబాబు. అలాంటివ్యక్తి ఆలోచనల్ని సర్వ నాశనంచేయడం తప్ప జగన్ రెడ్డి ఈనాలుగేళ్లలో చేసింది శూన్యం. పేదలకు ఇళ్లపట్టాల పేరు తో వారిని వంచిస్తూ, రాజధానిలో చిచ్చురాజేయడానికే జగన్ కొత్తనాటకాలు మొదలెట్టాడు. సీఆర్డీప చట్టంలో పేదలకు ఇంతభూమి ఉండాలని చెప్పడమేకాకుండా. 2014-19 మధ్యన 5వేల ఇళ్లు అమరావతిలోనే నిర్మించిన ఘనత చంద్రబాబుగారిది. ఆఇళ్లను కూడా జగన్ పేదలకు ఇవ్వకుండా వారిని వేధిస్తున్నాడు. ఎటువంటి లిటిగేషన్ లేని ఆస్తిని పేదలకు ఇళ్ల రూపంలో చంద్రబాబుగారు అందిస్తే, దాన్ని ఎందుకుకొరగాకుండా చేసిన జగన్ రెడ్డి, పేదలకు ఇళ్లస్థలాలపేరుతో పేదలకు అక్కరకురాని పట్టాలను రాజధానిలో ఇస్తూ వారిని వంచిస్తున్నా డు. పేదవాడికి ఏదో ఒరగబెడుతున్నానంటూ ప్రజలముందు మొసలికన్నీరు కారుస్తున్నా డు. పేదల్ని మోసగించాలనిచూస్తున్న జగన్ రెడ్డి నిర్వాకాన్ని మోసాన్ని వారంతా నిలదీ యాలి. పనికిరాని పట్టాలుగా నిన్నటికోర్టుతీర్పుతో తేలిపోయి, తమకు ఉపయోగపడని ఇళ్ల పట్టాలు ఎందుకుఇస్తున్నారని ముఖ్యమంత్రిని కడిగిపారేయండి. జగన్ రెడ్డి ఇప్పుడు పేదల కు కేటాయిస్తున్న ఇళ్లస్థలాలకు సంబంధించి భవిష్యత్ లో న్యాయస్థానాల తీర్పులు, ఆయన నిర్ణయానికి విరుద్ధంగావస్తే, ఇళ్లపట్టాలు తీసుకున్న పేదలపరిస్థితి ఏమిటి? ఆ స్థలాల్లో తమ కష్టార్జితంతో ఇళ్లు కట్టుకున్నవారు ఎటుపోవాలి? ఆ నష్టాన్ని ఎవరుభరిస్తారు? జగన్ రెడ్డికి పేదలపై వల్లమాలిన ప్రేమాభిమానాలుంటే తన తాడేపల్లి ప్యాలెస్ పక్కనుండే వెయ్యిపేదకుటుంబాల్ని రాత్రికిరాత్రి ఎందుకు నేలమట్టంచేయించాడు? జగన్ రెడ్డికి పేదలపై వల్లమాలిన ప్రేమ ఉందా? జగన్ రెడ్డి ఇప్పుడు ఉంటున్న తాడేపల్లి భవనం చుట్టుపక్కలే కాలువగట్లపై దాదాపు వెయ్యిపేదకుటుంబాలు నివాసం ఉండేవి. అమ రారెడ్డి కాలనీపేరుతో పేదలు నివాసముంటున్న ప్రాంతం ఏమైంది? ఎటుపోయింది?



పేదలు తనకంటికి కనుచూపుమేరలో కనిపించకూడదన్న అక్కసుతో ఏకంగా వెయ్యికుటుంబాల్ని రాత్రికిరాత్రి తరమేసిన ఘనుడు ఈముఖ్యమంత్రి కాదా? 2019లో అక్కడ వెయ్యి పేద కుటుంబాలు ఉండేవి అనడానికి శాటిలైట్ చిత్రాలేరుజువులు. తాము చెమటోడ్చి సంపాదించుకున్నసొమ్ముతో నివాసాలుఏర్పాటుచేసుకొని అమరారెడ్డికాలనీగా ఏర్పడి నివాసముంటున్న పేదకుటుంబాలఇళ్లను కూల్చేసి, ఆ ప్రదేశాన్ని మొత్తంచదునుచేసి. ఉన్నరోడ్డు చాలదని తనప్యాలెస్ కు మరో రాజమార్గాన్ని నిర్మించుకున్నాడు. అందుకోసం అమాయక పేదలఇళ్లను జేసీబీలో కూల్చేయించాడు. ఇప్పుడు గూగుల్ మ్యాప్ లో చూస్తే పేదలఇళ్లస్థానంలో రోడ్డుకనిపిస్తోంది. 1000పేదకుటుంబాల్ని అత్యంతకిరాతకంగా, అమానుషంగా రాత్రికిరాత్రి మాయంచేసిన జగన్ రెడ్డికి పేదలంటే అమితమైన ప్రేమ..అభిమానమా? నిజంగా జగన్ కు పేదలపై ప్రేమ. అభిమానం ఉంటే 1000కుటుంబా లను ఎందుకు తరిమేశారో ఆయనే సమాధానంచెప్పాలి.

పేదలఇళ్లకోసం నేడు పనికిరాని పట్టాలు కేటాయిస్తున్న జగన్ రెడ్డి, తనపార్టీ కేంద్ర కార్యాల యంకోసం మాత్రం. క్లియర్ పట్టాతో ఉన్న కోట్లరూపాయలవిలువైన 2ఎకరాల్ని కేటాయించు కున్నాడు. అదే 2ఎకరాల్ని జగన్ రెడ్డి పేదలఇళ్లకోసం ఎందుకు కేటాయించడు? తాడేపల్లిలో వైసీపీకేంద్ర కార్యాలయం నిర్మాణానికి 2ఎకరాలభూమికావాలా? చట్టబద్ధంగా క్లియర్ టైటిల్ తో ఉన్నభూమిని ముఖ్యమంత్రి ఇంటిపక్కనే సేకరించారు. సర్వేనెంబర్ 202/A1లో ని కోట్లాదిరూపాయల విలువైన భూమిని కేంద్రకార్యాలయానికి కేటాయించారు. ఇప్పటికే ఒక కేంద్రకార్యాలయం ఉంటే, మరోకార్యాలయం కోసం 2ఎకరాలభూమి కావాలా? పేదలు శాశ్వతంగా నివాసముండేందుకు మాత్రం చిత్తుకాగితంతో సమానమైన పట్టాలను కేటాయిస్తారా? పార్టీకార్యాలయంనిర్మాణానికి మాత్రం కోట్లువిలువైన క్లియర్ టైటిల్ ల్యాండ్ ఎంపికచేసుకుంటారా? ఇదే నా జగన్ రెడ్డి నీకు పేదలపై ఉన్న ప్రేమ. అభిమానం? పార్టీ కేంద్రకార్యాలయం అనేది రాజధానిలోఉంటుంది. అమరావతి జగన్ రెడ్డి దృష్టిలో రాజధాని కానప్పుడు అక్కడే రెండు కార్యాలయాలు ఎందుకు? జగన్ రెడ్డి దృష్టిలో నిజమైన రాజధాని విశాఖపట్నంకదా.. అక్కడ తానుపోగేసుకున్న అవినీతిసొమ్ముతో కొంతభూమిని కొని. అక్కడే వైసీపీ కేంద్రకార్యాలయం నిర్మించుకోవచ్చుకదా? అమరావతిప్రాంతంలో విలువైన 2 ఎకరాలు ఎందుకుతీసుకున్నారు? ఆ భూమినే జగన్ పేదలకు ఎందుకు ఇవ్వడు? గతంలో అమరావతిని శ్మశానమని. ఎడారని, నిర్మాణాలకు పనికిరాని ముంపుప్రాంతమని దుష్ప్రచారంచేయించిన జగన్ ఇప్పుడు అక్కడే పేదలకు ఇళ్లపట్టాలివ్వడం అతని ద్వంద్వవైఖరికి నిదర్శనం. అమరావతిని శ్మశానమని. ఎడారని, పశువులు తిరిగేప్రాంతమని. నిర్మాణాలకు పనికిరాని ముంపుప్రాంతమని చెప్పిన్ జగన్ రెడ్డి, అతనిపరివారం ఇప్పుడు అక్కడేపేదలకు ఇళ్ల పట్టాలు ఎందుకుఇస్తోంది? గతంలో రాజధానిపై చేసిన విషప్రచారం జగన్ రెడ్డికి గుర్తులేదా? నేడుకేవలం పేదల్ని వంచించే తన కపటనాటకానికి మాత్రం అమరావతి రాజధానిప్రాంతం జగన్ రెడ్డికి ఒక అద్భుతమైన నివాసప్రాంతంగా మారిపోయింది. జగన్ లా చంద్రబాబుగారు పేదల్ని వంచించేపనులు చేయలేదు. పేదలు శాంతంగా. సంతోషంగా రాజధానిప్రాంతంలో నివాస ముండాలని అన్నిహంగులతో అధునాతనశైలిలో 5వేలఇళ్లునిర్మించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కొన్నిలక్షలఇళ్లు నిర్మించడం జరిగింది. ఆ ఇళ్లప్రాంగణంలో ఇటీవలే చంద్రబాబుగారు సెల్ఫీదిగారు. నారాలోకేశ్ గారు యువగళంయాత్రలో భాగంగా టీడీపీప్రభు త్వం పేదలకోసం నిర్మించిన టిడ్కోఇళ్ల సముదాయంవద్ద సెల్ఫీలు దిగి, జగన్ రెడ్డికి సవాల్ విసిరారు. వారిమాదిరే జగన్ రెడ్డి ఇదిగోపేదలకోసం తాను ఇదినిర్మించానని చెప్పి అక్కడ సెల్ఫీ దిగగలడా? సెంటుపట్టాలపేరుతో పేదలకు ఇచ్చిన పనికిరానిస్థలాల్లో సెల్ఫీ దిగు జగన్ రెడ్డి. శ్మశానాలపక్కన. వాగులు. వంకల్లో. కొండలుగుట్టలపై పేదలకు ఇచ్చినపనికిరాని సెంటుపట్టాభూముల్లో సెల్ఫీదిగి, ఆ ఫోటోల్ని తనసాక్షిపత్రికలో ప్రచురించే దమ్ము. ధైర్యం జగ న్ రెడ్డికి ఉన్నాయా? జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం చేపట్టిన సెంటుపట్టాల పంపిణీ మొత్తం జేబులునింపుకోవడానికి చేపట్టిందేగానీ. పేదలకు మంచిచేయడానికి కాదు. ఇళ్లస్థలాలకో సం కొన్నభూముల్లో అవినీతి. అభూముల్ని చదునుచేయడంలో అవినీతి. ఎందుకూ పనికి రాని సెంటు పట్టాల్నిపేదలకు కేటాయించడంలో అవినీతి. ఇదే జగన్ చేసింది. జగన్ పేదలకు న్యాయం చేసేవాడయితే ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన్ పథకం కింద 2019 నుంచి 2023 మధ్యవారికోసం కేవలం 823 ఇళ్లుమాత్రమే ఎందుకు కట్టాడు? పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రే ఇళ్లపట్టాలు, ఇళ్లనిర్మాణంపేరుతో జగన్ ఆడుతున్న నాటకాల్ని బయటపెట్టారు. ఫిబ్రవరి 8, 2023న కేంద్రమంత్రి పార్లమెంట్ కు ఇచ్చిన సమాధానంలో ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన్ పథకం కింద 2019 నుంచి 2023 ఫిబ్రవరి2వరకు జగన్ ప్రభుత్వం పేదలకు కట్టినఇళ్లు కేవలం 823మాత్రమే అని స్పష్టంగాచెప్పారు. ఏపీప్రభుత్వం మాత్రమే పేదలఇళ్లనిర్మాణంలో వెనుకబడిందని స్వయంగా కేంద్రమంత్రే చెప్పారు. అదే మంత్రి ఇతరరాష్ట్రాలు పేదలకోసం ఎన్ని ఇళ్లుకట్టాయో కూడా చెప్పారు. తమిళనాడు ప్రభుత్వం 2019 నుంచి 2023 మధ్యన పేదలకోసం 3లక్షలఇళ్లు నిర్మించింది. రాజస్థాన్ ప్రభుత్వం 2022-23మధ్య ఒక్కసంవత్సరంలోనే 2.54లక్షలఇళ్లు కట్టింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఒక్కసంవత్సరంలోనే 7.62లక్షలఇళ్లు కట్టింది. ఈశాన్యరాష్ట్రాల్లో చిన్న రాష్ట్రమైన అస్సాంకూడా 2.15లక్షల ఇళ్లుకట్టింది. బీహార్ ప్రభుత్వం 9.59లక్షలఇళ్లుకట్టింది. కానీ జగన్ రెడ్డి, అతనిప్రభుత్వం మాత్రం 4ఏళ్లలో ముక్కిమూలిగీ PMAY కింద కేవలం 823ఇళ్లు మాత్రమేకట్టింది. ఇదేనా జగన్ కు పేదలపై ఉన్న ప్రేమ..అభిమానం? పేదలకోసం ఇళ్లుకట్టకపోగా తన తాడేపల్లి ప్యాలెస్ పక్కనఉన్నఇళ్లను నేలమట్టంచేయించిన పేదలద్రోహి జగన్ రెడ్డి. పేదలఇళ్లకోసం రాజధానిప్రాంతంలో 5శాతంభూమి కేటాయించడంతో పాటు, అక్కడే 5వేలఇళ్లుపూర్తిచేసిన ఘనుడు చంద్రబాబు. 2014 -2019మధ్య రాష్ట్రవ్యా ప్తంగా పేదలకోసం దాదాపు 8లక్షలఇళ్ల నిర్మాణానికి శ్రీకారంచుట్టి, దాదాపు3.50లక్షల ఇళ్లను పూర్తిచేసిన పేదలపక్షపాతి చంద్ర బాబుగారు. ఆయనఆలోచనలకు విరుద్ధంగా జగన్ రెడ్డి కేవలం చిత్తుకాగితంతో సమానమైన ఇళ్లపట్టాలను పేదలకు కేటాయిస్తూ రాజకీయకుట్రలో భాగంగా వారిజీవితాలతో ఆడుకుం టున్నాడు. పేదవాడిఇల్లు అనేది తెలుగుదేశంపార్టీ గుర్తులోనేఉంది. కూడు, గుడ్డ, నీడ అనేసిద్ధాంతంతోనే స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఆయనచూపినబాటలో చంద్రబాబుగారు 2014-19మధ్య లక్షలఇళ్లను పేదలకోసం నిర్మిస్తే, వాటిని జగన్ రెడ్డి దయ్యాలకొంపలుగా మార్చాడు.

జగన్ రెడ్డి ఎందుకు పేదలనోట్లో మట్టికొడుతున్నాడో, ఎందుకూపనికిరాని. కోర్టునిర్ణయానికి లోబడి ఉన్న స్థలాలను పేదలకు ఇళ్లనిర్మాణానికి ఎందుకు ఇస్తున్నాడో సమాధానంచెప్పాలి. కోట్లవిలువైన 2ఎకరాలభూమిని తనపార్టీ కేంద్రకార్యాలయ నిర్మాణానికి కేటాయించుకున్న జగన్ అదేభూమిని పేదలఇళ్లకోసం ఎందుకు ఇవ్వడో సమాధానంచెప్పాలి. తాడేపల్లి ప్యాలెస్ పక్కన పేదలు ఉండకూడదన్న సంకుచితమనస్తత్వంతో 1000ఇళ్లను ఎందుకు నేలమట్టం చేయించాడో జగన్ రెడ్డి సమాధానంచెప్పాలి." అని పట్టాభిరామ్ అన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# విద్యుత్ కొనుగోళ్లపై విచారణకు సిద్ధమా?

## విద్యుత్ రంగ సంక్షోభానికి బాధ్యత జగన్‌దే: పయ్యావుల కేశవ్



చంద్రబాబు ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ఒ ప్పందాల్లో తప్పులేదని, అంతా సక్రమంగానే జరిగాయని హైకోర్టు చెప్పినా కూడా జగన్మోహన్ రెడ్డి కావాలనే కక్షతో ఆ ఒప్పందాలను రద్దు చేశారని టీడీపీ శాసనసభ్యుడు పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, చంద్రబాబు సోలార్, విండ్, వాటితోపాటు థర్మల్ పవర్ ప్రాజెక్టలను బలోపేతంచేసి, ఏపీని దేశంలోనే మిగులువిద్యుత్ రాష్ట్రంగా నిలిపారని, కానీ జగన్‌రెడ్డి కేవలం మూడేళ్లలోనే తన అనాలోచిత, కక్షసాధింపు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనంచేసి, ప్రజలపై భరించలేని విధంగా విద్యుత్ ఛార్జీల భారం మోపాడని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. జూమ్ ద్వారా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "గతంలో టీడీపీప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను జగన్ బుట్టదాఖలు చేయడమే నేడురాష్ట్రంలో విద్యుత్ సమస్యలకు ప్రధానకారణం. రాష్ట్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల ప్రకారం విద్యుత్ కొనుగోలుచేయకుండా, విండ్, సోలార్ పవర్ ఉత్పత్తిని నీరుగార్చిన జగన్ రెడ్డి బయటనుంచి అధికధరకు విద్యుత్ కొని, ఆభారాన్ని అంతిమంగాప్రజలపై మోపాడు. విద్యుత్ ఉత్పత్తిసంస్థలు తమకు జగన్ ప్రభుత్వంచేస్తున్న అన్యాయంపై కోర్టులకువెళ్లడంతో, చివరకు వాటికి కూడా ప్రభుత్వం డబ్బులుచెల్లించాల్సి వచ్చింది. దాంతో జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక యూనిట్ విద్యుత్ కొంటే, దానికి రెండుసార్లుడబ్బు చెల్లించాల్సిన దుస్థితి వచ్చింది. ఈ పాపం జగన్మోహన్ రెడ్డిదికాదా? మూడేళ్లలో రాష్ట్రవిద్యుత్ రంగాన్ని దోపిడీచేసిన జగన్ నిర్వాకం అంతిమంగా ప్రజలకు శాపంగామారింది.

### అధికధరకు విద్యుత్ కొనడం కమీషన్ల కోసం కాదా?

హిందుజా సంస్థ తక్కువధరకు విద్యుత్ అందిస్తుంటే, దాన్నికాదని బయటినుంచి అధికధర కు విద్యుత్ ఎందుకు కొంటున్నారని కోర్టులు జగన్ రెడ్డిప్రభుత్వాన్ని నిలదీయలేదా? హిందు జా సంస్థనుంచి విద్యుత్ కొన్నా, కొనకపోయినా ఆసంస్థకు ప్రభుత్వం డబ్బుచెల్లించాల్సిన పరి స్థితి తీసుకొచ్చింది జగన్మోహన్ రెడ్డికాదా? 6 నుంచి 7వేలకోట్లు ఇప్పటికే హిందుజాకు చెల్లి స్తున్నారు. భవిష్యత్ లో ఆభారం మరింత పెరుగుతుంది. ఆ భారమంతా మోయాల్సింది ప్రజ లు కాదా? మిగుల్ విద్యుత్ తయారుచేసేలా విద్యుత్ ఉత్పత్తిసంస్థల్ని తీర్చిదిద్దితే, వాటిని కాదని వైసీపీ ప్రభుత్వం బయటఅధికధరలకు విద్యుత్ కొనడం కమీషన్లకోసంకాదా? థర్మల్ విద్యుత్ ఉత్ప త్తి కేంద్రాలను నిర్వీర్యంచేశారు. సరైన నిల్వలులేకుండాచేసి, బొగ్గుకొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారు. ఆర్టీపీపీని మూసేసేదశకు తీసుకెళ్లారు. కేంద్రప్రభుత్వసంస్థలనుంచి తక్కువధరకు విద్యుత్ లభిస్తుంటే, దాన్నికాదని బహిరంగమార్కెట్లో ఎక్కువధరకు కొంటు న్నారు. కృష్ణపట్నంపోర్టుని అదానీకి కట్టబెట్టడానికి సిద్ధమయ్యారు. ఈ విధమైన నిర్ణయా లతో ప్రభుత్వంలోని పెద్దలకు లబ్ధిచేకూరుతోంది అని అర్థమవుతోంది.

### ప్రజలపై రూ.12వేల కోట్ల భారం

మూడున్నరేళ్లలో ఈ ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో రూ.12వేల కోట్ల విద్యుత్ కొనుగోలు చేసి, ఆ భారాన్ని ప్రజలపై మోపింది. మూడున్నరేళ్లలో ఈ ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో రూ.12వేలకోట్ల విలువైన విద్యుత్ కొనుగోలు చేసింది. ఆ భారమంతా సామాన్య వినియోగదారులపై మోపారు. రాష్ట్రంలోఉన్న విద్యుత్ ఉత్పత్తిని సక్రమంగా వినియోగించుకోకుండా, బయటనుంచి విద్యుత్ కొంటూ, ప్రజలపై భారం మోపుతూ, విద్యుత్ రంగసంస్థలని కుప్పకూల్చేశారు. చంద్రబాబుగారు ఆక్వారంగానికి ఉచి తంగా విద్యుత్ ఇస్తే, జగన్ దాన్ని యూనిట్ రూ.4లకు పెంచాడు. ఆక్వా-నాన్ ఆక్వా అని విభజించి ఏవోకొద్ది ఆక్వాపరిశ్రమలకే యూనిట్ రూ.1.50పైసలకు ఇస్తూ, మిగిలినవాటికి యూనిట్ రూ.5.85పైసలకు ఇస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి,సరఫరాలో పక్కరాష్ట్రాలతో పోటీ పడే పరిస్థితిలేదు. విద్యుత్ కోతలతో ప్రజలతోపాటు, పారిశ్రామికరంగాన్ని దెబ్బతీస్తున్నారు. పరిశ్రమలు మూతపడటంతో అటుయువత ఉపాధిలేక రోడ్డునపడుతున్నారు. విద్యుత్ కోత లతో పరిశ్రమలు ఎలా నడుస్తాయనే ఆలోచన పాలకులకు లేకపోవడం బాధాకరం. మీ అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగమే కుదేలైంది. సామాన్యులపై మోయలేని విద్యుత్ ఛార్జీల భారంపడింది. మార్కెట్లో యూనిట్ విద్యుత్ రూ.10కి కొంటూ ఎన్నాళ్లు వెళ్లబుచ్చుతారు?

### ఒప్పందాలకు విరుద్ధంగా విద్యుత్ కొనుగోళ్లు

3 ఏళ్ల క్రితం మిగులు విద్యుత్‌లో ఉన్నరాష్ట్రాన్ని మూడున్నరేళ్లలోనే విద్యుత్ లోటురాష్ట్రంగా మార్చారు. విద్యుత్ ఒప్పందాలకు విరుద్ధంగా విద్యుత్ కొనుగోళ్లు జరిపి, ప్రజలపై వేలకోట్ల భారం మోపిన ముఖ్యమంత్రి, మంత్రివర్గం, అధికారులపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ జరపాలి. డిస్కంలు దివాలాతీసేస్థితిలో ఉంటే, గృహాలకు స్మార్ట్ మీటర్లు అంటూ ఆభారాన్ని వాటిపై, ప్రజలపై మోపడం సరైందేనా? నిన్నటికి నిన్న రాష్ట్రంలో 7 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంది. మూడేళ్లక్రితం మిగు లు విద్యుత్ రాష్ట్రంగాఉన్నఏపీని మూడేళ్లలోనే విద్యుత్ లోటురాష్ట్రంగా మార్చారు. మీకు కా వాల్సిన విధంగా సంతకాలుపెట్టి, పనిచేసిన అధికారుల్ని ప్రమోషన్లుఇచ్చి ఢిల్లీకి పంపుతు న్నారు. తప్పుచేసిన అధికారులు, ప్రభుత్వాన్ని క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. రాష్ట్రప్రజల నెత్తిన వేలకోట్ల విద్యుత్ ఛార్జీల అదనపుభారంమోపిన ప్రభుత్వంపై, అధికారులపై ముమ్మా టికీ క్రిమినల్ కేసులుపెట్టాల్సిందే. బ్యాక్ డోర్‌లో ఎందుకు అధిక ధరకు విద్యుత్ కొన్నారు... మీ దోపిడీకోసం కాదా? ఒప్పందాలప్రకారం విద్యుత్ కొనుగోళు చేయకుండా, వాటిని ఉల్లం ఘించి, వాటినిరద్దుచేసి, ఎందుకు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారు. చంద్రబాబు ప్రభుత్వంచేసుకున్న ఒప్పందాల్లో తప్పులేదని, అంతా సక్రమంగానే జరిగాయని హైకోర్టు చెప్పినా కూడా జగన్మోహన్‌రెడ్డి కావాలని కక్షతోనే విద్యుత్ కొనుగోల ఒప్పందాలు రద్దుచేశాడు. ఒప్పందాలు కాదన్నందుకు బయట మార్కెట్లో అధిక ధరకు విద్యుత్ కొనడం ఒక తప్పయితే, విద్యుత్ కొనకపోయినా, ఒప్పందాలకు కట్టుబడి సంస్థలకు డబ్బులు కట్టడం మరోపెద్దతప్పు. ఈ ఫలితాలకు బాధ్యతవహించాల్సింది జగన్మోహన్‌రెడ్డికాదా?

### స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారం

ఇప్పటికే రూ.60వేలకోట్ల లోటులో నడుస్తూ, ఆర్థికంగా డిస్కంలు దివాలాతీసే పరిస్థితిలోఉంటే గృహాలకు స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ సంస్థలపై అదన పుభారం మోపడం సరైందేనా? విద్యుత్ సంస్థలతోపాటు, ఆ భారం వినియోగదారులు భరించాల్సిందే కదా! విద్యుత్ సంస్థల్ని ఆర్థికంగా పరిపుష్టంచేసే ఆలోచనలు చేయకుండా ఇలాంటి నిర్ణయాలతో వాటిని మూసేయిస్తారా? కేంద్రప్రభుత్వ నిబం ధనలకన్నా ఎక్కువధరపెట్టి స్మార్ట్ మీటర్లు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో ప్రభుత్వం సమాధానంచెప్పాలి.

### 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు

దేశంలో ఇతరరాష్ట్రాలకు బొగ్గుసరఫరాచేసిన థర్మల్ సంస్థలు, కేంద్రప్రభుత్వం, ఏపీకి మాత్రమే బొగ్గుసరఫరా ఎందుకు ఆపేశాయి. ముందు డబ్బులు కడితేనే బొగ్గు సరఫరా చేస్తామని ఎందుకు చెప్పాయి? అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు కాకుండానే 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. దాదాపు రూ.50వేల కోట్ల భారం సామాన్య వినియోగదారులపై మోపారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల్లో ఏవో అక్రమాలు జరిగాయని ఊహించుకోవడం, మీ మనుషు లకు సంబంధించిన విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి హైకాస్ట్ పవర్ కొనడం, విద్యుత్ ఒప్పందాల ప్రకారం రాష్ట్రంలో కొనుగోలుచేయడానికి విద్యుత్ అందుబాటులోఉన్నాకూడా దాన్ని కాదని బయట అధికధరకు కొనడం.. వెరసి రాష్ట్ర విద్యుత్ రంగం పతనం. మూడేళ్లలో మీరు చేసింది ఇదికాదా... దీనిపై విచారణకు ఈ ప్రభుత్వం సిద్ధమా? ఈ పాపాలకు బాధ్యులు ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గం కాదా? వారికి సలహాలిచ్చి, వారు చెప్పింది చేసిన అధికారులుకాదా?

### కొనుగోళ్లపై విచారణకు సిద్ధమా?

7మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే కోతలు లేవని చెబుతారా? మీరు తీసుకున్న అనాలోచిత, కక్షసాధింపు, స్వార్థనిర్ణయాలే రాష్ట్రవిద్యుత్ రంగానికి శాపాలుగా మారాయి. రాష్ట్రంలో 7మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత స్పష్టంగా కనిపిస్తుంటే విద్యుత్ కోతలు లేవని ఎలా చెబుతారు? ఇళ్లకు, పరిశ్రమలకు, వ్యవసాయానికి అన్నింటికీ ఇష్టానుసారం విద్యుత్ కోతలు విధిస్తూ ఇంకాసిగ్గులేకుండా కోతలులేవని చెబుతారా? మీరు తీసుకున్న అనాలోచిత , కక్షసాధింపు నిర్ణయాలు, మీలబ్ధికోసం తీసుకున్నస్వార్థనిర్ణయాలే రాష్ట్ర విద్యుత్ రంగానికి శాపాలుగా మారాయి. విద్యుత్ సంస్థలు తీవ్రమైన నష్టాల్లోకూరుకున్నాయి. సామాన్యులపై మోయలేనిభారంపడింది. ఇంతజరిగినా ఆగకుండా మరలా స్మార్ట్ మీటర్ల పేరుతో మరో 6ఏళ్ల పాటు విద్యుత్ వినియోగదారులపై భారంపడేలా తలతిక్క నిర్ణయాలు తీసుకుంటున్నారు. విద్యుత్ రంగంలో అనేకఅక్రమాలుజరిగాయని కోర్టులకు వెళ్లారు. అలాంటివారు ఇప్పుడు ఈ4ఏళ్లలో జరిపిన విద్యుత్ కొనుగోళ్లపై విచారణకు సిద్ధమా." అని పయ్యావుల నిలదీశారు.

గోదావరి

చైతన్యరథం
https://www.telugudesam.org/



బొండాలు రకం ధాన్యం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొనుగోలు చెయ్యాలి. తడిసిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు నష్టపోయిన వరి రైతుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలి.
– వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్యే

## రాష్ట్ర ప్రజలు బయటపడాలంటే చంద్రన్న సీఎం కావాలి



రాష్ట్ర ప్రజలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే పరిస్థితి నుంచి రాష్ట్ర ప్రజలు బయటపడాలంటే చంద్రన్న తిరిగి సీఎం కావడం అవసరమని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ స్థాయిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు రాష్ట్రానికి రాజధాని చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనాలోచితంగా విభజించగా నేటి వైసిపి ప్రభుత్వం రాజధానిని మూడు ముక్కలు చేసి జిల్లాల పునవ్యవస్థీకరణ పేరుతో నూజివీడు నియోజకవర్గ ప్రజల మనోభావాలను దెబ్బతీసింది అన్నారు. కృష్ణాజిల్లాతోనే నూజివీడు నియోజకవర్గ ప్రజల అనుబంధం ఉందని టిడిపి ప్రభుత్వం వస్తే కృష్ణాజిల్లాలోనే నూజివీడు మనుగడ ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు అన్నారు. అదేవిధంగా చిటికెలు వేసి సంవత్సరమా సంవత్సరంనర్రా పోలవరం పూర్తి చేస్తాం అని అసెంబ్లీలో పేర్కొన్న మంత్రి ఇంటిలో కూర్చున్నారని పోలవరం మాత్రం సహకారం కాలేదన్నారు.పోలవరం పూర్తి చేయాలన్నా నిలిపివేసిన చింతలపూడి ఎత్తిపోతల పథకం చేపట్టి నూజివీడు మెట్ట భూములను సస్యశ్యామలం చేయాలన్న అది చంద్రబాబుకే సాధ్యమని నూజివీడు నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షను తెలుపుతున్నారన్నారు.

## సమస్యల సుడిగుండంలో కొత్తపేట నియోజకవర్గం : బండారు సత్యానందరావు



నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుబడిందని, ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. గ్రామాల్లో మౌలిక వసతులు లేవు. సాగునీరు,తాగు నీరు అందక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బండారు ఆవేదన వ్యక్తం చేశారు. అధి కారులు సమస్యను పట్టించుకోవడం లేదు. కాలువలు తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయాయి. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆయన అన్నారు. వైద్యశాలలలో సిబ్బంది కొరత ఎదుర్కొంటున్నారు. విద్యాలయాల్లో నాడు నేడు పేరుతో ఒకటి రెండు చోట్ల పాఠశాలను ఆధునీకరణ చేసింది తప్ప, మిగిలిన పాఠశాలలో కనీస వసతులు గురించి పట్టించుకున్నది లేదు. గ్రామాల్లో రహదారులు గోతులు, గొప్పులతో నిండిపోయాయి. డ్రైనేజ్ సౌకర్యం అంతంత మాత్రమే ఉండటంతో మురుగునీరు రోడ్లపైనే పారుతుంది.

## జగన్ పాలనకు చరమగీతం పాడాలి : ఆనందరావు



జగన్ దుర్మార్గ పాలన పట్ల ప్రజలు విసిగి వేసారి పోయారని, ఆయన పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. 'ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముగింపు సందర్భంగా అమలాపురం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనను ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని జనం గగ్గోలు పెడుతున్నారని ఆయన చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలతో జనం విలవిల్లాడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఇల్లు నిర్మించుకుందామంటే ఇదేంఖర్మ అనుకుంటున్నాఅని సిమెంట్ కొనలేం, ఇసుక కొనలేం అని గగ్గోలు పెడు తున్నారు." అని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

## 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో సమస్యల వెల్లువ : గన్నీ



తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి రాష్ట్ర వ్యాప్తంగా ముగింపు సంధర్భంగా భీమడోలు క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి, వచ్చిన వినతులను ప్రదర్శించడం జరిగిందని గన్నీ అన్నారు.ఈ సంధర్భంగా గన్ని మాట్లాడుతూ నియోజక వర్గంలో నిర్వహించిన ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనేక సమస్యలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా రహదారులు, నిరుద్యోగం, కుంటుబడిన అభివృద్ధి, అవినీతి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. మధ్యం దరలు, ఇళ్లస్థలాలు, విధ్యుత్ సమస్య లపై అనేక పిర్యాదులు అందాయి. వాలంటీర్లు భయపెట్టడంతో అనేక మంది సమస్యలు చెప్పడానికి జంకారు. ఈ సమస్యలన్ని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రదర్శించి అనంతరం 28న జరిగే మహానాడులో ఇవన్నీ ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ పాత్రికేయుడిని పరామర్శించిన జ్యోతుల నవీన్



రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి శస్త్ర చికిత్స చేయించుకున్న పాత్రికేయుడు సప్ప శ్రీనివాస్ ను కాకినాడ జిల్లా టీడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు. వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స నిమిత్తం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న సిద్ధార్థ ఆసుపత్రిలో శ్రీనివాస్ చేరారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి కాలి విరిగిందని శస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. దీంతో శ్రస్త చికిత్స నిర్వహించారు. శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడని కాకినాడ నగరానికి చెందిన పాత్రికేయుడు తోటి పాత్రికేయుడు గురువారం టిడిపి కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో ఉన్న జ్యోతుల నవీన్ దృష్టికి తీసుకురాగ. ఆయన చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు.



నిడదవోలు పట్టణంలో నియోజకవర్గ టీడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో జరిగిన ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో వచ్చిన వినతులు, పూర్తి చేసిన ఇదేం ఖర్మ ఫామ్‌లు గురించి, ఇదేం ఖర్మ ఫామ్‌లు రాజమండ్రీ పార్లమెంట్ టీడిపి కార్యాలయానికి పంపడం గురించి చర్చించిన నిడదవోలు టీడిపి ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు.



టీడిపివ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా, ఉండి నియోజకవర్గం, కాళ్ళ మండలం, జువ్వలపాలెం రోడ్ పెదఅమిరం గ్రామం లిబర్టీ కంపెనీ ఎదురుగా ఈనెల 22 తేది సోమవారం సాయంత్రం 4గంటలకు మినీ మహానాడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సభ నిర్వహించనున్నారు. ప.గో.జిల్లాలోని తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరూ మినీ మహానాడును జయప్రదం చేయవలసిందిగా తోట సీతారామలక్ష్మి అన్నారు.

## పోలవరం నియోజకవర్గంలో పత్రికా సమావేశం : బొరగం



పోలవరం నియోజకవర్గం క్యాంపు కార్యాలయం బుట్టాయగూడెంలో జరిగిన పత్రికా సమావేశంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ జగనాసుర పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి ఇటీవల తెలుగుదేశం పార్టీ మొదలు పెట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. వాటిని ఫీడ్ బ్యాక్ ఫామ్‌లో నమోదు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"అన్ని రాష్ట్రాల్లో ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తుంటే, మన రాష్ట్రంలో మాత్రం ఆ పరిస్థితి లేదు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్ర ప్రగతి మూలన పడేలా చేశారు. ఉద్యోగుల డిమాండ్లపై మా పార్టీలో చర్చించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం."

- గద్దె రామమోహన్, ఎమ్మెల్యే



## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

నందిగామ : నందిగామ పట్టణం కాకానినగర్‌లోని టీడీపి కార్యాయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. కంచల గ్రామానికి చెందిన కొమ్ముకూరు బక్షాలు, తోటరావులపాడు గ్రామానికి చెందిన దంతమాల మంగయ్య ట్రై సైకిళ్లను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు, వయోవృద్ధులు ఈ ఎండల దృష్ట్యా బయటికి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పేదల క్షేమాన్ని కాంక్షించే పార్టీ టీడీపీయే అని ఆమె అన్నారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

మచిలీపట్నం : గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారని మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ నేతలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో దాదాపు ఇరవై వేల కుటుంబాల సమస్యలను తెలుసుకొని వారికి భరోసా కల్పించామన్నారు. నిత్యవసరాల ధరలు, నిరుద్యోగ సమస్య, ఉపాధి ఇలా పలు సమస్యలను ప్రజలు తెలిపారన్నారు. ఉపాధి లేక యువత గంజాయికి అలవాటు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. రైతులు అన్ని విధాలుగా నష్టపోయి రోడ్డున పడ్డామని బోరుమని వినిపించారని తెలిపారు. స్థానికంగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు పడుతున్న ఈ సమస్యలను క్రోడీకరించి ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న సమస్యలను పార్లమెంటు స్థాయి తీసుకెళ్లి అటు నుంచి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి ఈ సమస్యలు పరిష్కారానికి కృషిచేసి రేపు రాబోయే ఎన్నికల్లో ఈ సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ వీటి పరిష్కార దిశగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను రూపొందించి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలియజేస్తున్నాం. గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, పంచపర్వాల కాసి విశ్వనాథ్, ఇలియాస్ పాషా , పిప్పళ్ల కాంత రావు, లంకిశెట్టి నీరజ, కరెడ్ల సుశీల, చింటకుర్తి సుధాకర్, అలీ, మోహన్ పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పేరుతో వైసీపీ గారడీ

విజయవాడ: పేదలకు రాజధానిలో ఇళ్ల పట్టాల పేరుతో వైసీపీ మరో గారడీ చేస్తుందని పేదలపై అంత ప్రేమ ఉంటే నాలుగేళ్లుగా పట్టణాల్లో టిడిపి హయాంలో నిర్మించిన లక్షల టిడ్కో ఇళ్ళు 10% పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ప్రశ్నించారు. జగన్ కక్షపూరిత రాజకీయంతో టిడిపికి పేరు వస్తుందని తీసుకున్న అనాలోచితంగా నిర్ణయం వల్ల కోట్ల రూపాయల నిర్మాణాలు



పాడవుతున్నాయన్నారు. గ్రామాలకు కిలో మీటర్ల దూరంలో మౌలిక సదుపాయాలు వసతులు లేకుండా జగనన్న కాలనీ పేరిట 1.5 సెంటు భూమి ఇచ్చి పేదలను గ్రామాల్లో నుండి వెలివేసినట్లు చేస్తున్నారని, పేదలు గ్రామాల్లో ఉండకూడదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగన్‌కి చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో స్థలం ఉండీ ఇల్లులేని వారికి గృహాలు ఎందుకు మంజూరు చేయలేదన్నారు. 'సెంటున్నర భూమి కోసం ఎదురు చూసిన పేదలు ఇప్పుడున్న ధరల్లో ప్రభుత్వం చెప్పే షరతులకు లోబడి ఇళ్ళు కట్టుకోవటం సాధ్యమా? 1.80 లక్షలకు ఇంటి నిర్మాణం అవుతుందా?' అని ప్రశ్నించారు.

# వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

గుడివాడ : రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, గుడివాడ నియోజకవర్గంలో గురువారంతో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ముగిసిందని పార్టీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 5 నెలలుగా చేస్తున్న కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా 40 వేల కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి వారి ఇబ్బందులు తెలుసుకున్నామన్నారు. ప్రధానంగా పట్టణ ప్రాతంలో తాగునీటి సమస్య, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, విద్యుత్ చార్జీలు ఇప్పటికి 5 సార్లు పెరగడం, మహిళలకు భద్రత లేకపోవడం, ఇసుక దొరకక భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడటం,గ్రామీణ ప్రాంతాల్లో రైతుకు



పూర్తిగా అన్యాయం జరుగుతుందని, ధాన్యం ప్రభుత్వానికి అమ్మితే డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియక రైతుకు అల్లాడుతున్నారని రావి పేర్కొన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,నందివాడ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాస మురళి, గుడ్లవల్లేరు నాయకులు చంద్రాల చిట్టిబాబు, పొలాసి ఉమ, పండరాజు సాంబశివరావు, మజ్జాడ నాగరాజు, కొడాలి రామరాజు, యార్లగడ్డ సుధారాణి, పెద్దు వీరభద్రరావు, సయ్యద్ జాజిన్, శొంఠి రామకృష్ణ, నీరుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'పై ప్రజాభిప్రాయ సేకరణ

తిరువూరు : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై 14 అంశాల మీద కరపత్రాల ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి శావల దేవదత్ గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. నిత్యవసరాలు కొనలేని పరిస్థితిలో ఉన్నామని, జే బ్రాండ్లను తీసుకొని వచ్చి పేద, మధ్య తరగతి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని, ఉద్యోగ అవకాశాలు లేవని, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు



అనేక కష్టాలు పడుతున్నారని, టిడిపి హయాంలో 90 శాతం పూర్తి చేసిన టిడ్కో గృహాలను ఈ ప్రభుత్వం 10 శాతం కూడ పూర్తి చేయలేదని, జగనన్న కాలనీలో కేటాయించిన ఇళ్ల స్థలాలు చెరువులను తలపిస్తున్నాయని, సరైన రోడ్డు మార్గాలు లేక అనేక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పజలు తమ అభిప్రాయాన్ని తెలియజేశారని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలందరికీ తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, కౌన్సిలర్ జిడిమళ్ళ సత్యవతి, ఇంజిమర్ల వాసు, కొత్తపల్లి ఆనంద స్వరూప్, ఉదారపు మార్కండేశ్వరరావు, కొంగలు మురళి, మామిడి శరత్, పులి రాజశేఖర్, సోమవరపు శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేక హత్య కేసులో జగన్‌కు అన్నీ తెలుసు: వర్ల రామయ్య

సీఎం జగన్ కు వివేకా హత్య కేసులో అన్నీ తెలిసే బుకాయిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్ కు వివేకా హత్య కేసులో అన్నీ తెలిసే బుకాయిస్తున్నారు. వివేకా హత్య ఎవరు చేశారు? ఎందుకు, ఎలా, ఎప్పుడు, అనే వివరాలన్నీ జగన్ కు ముందే తెలుసు. సీఎంకు వివేకా హత్య గురించి అన్ని తెలిసి బహిరంగపరచకపోవడం రాజ్యాంగ విరుద్ధం, ఆరోజు సీఎంగా ఆయన చేసిన ప్రమాణానికి వ్యతిరేకం. ఇది తెలిసే "ఎలిబి" కోసం తెలవారుజామున 4 గంటలకు జగన్ మేనిఫెస్టో మీటింగ్ అని, పార్టీ ముఖ్యులను పిలిచి తన నివాసంలో మీటింగ్ పెట్టారు. ఏనాడు తెల్లవారుఝామున 4 గంటలకు ఏ మీటింగ్ పెట్టని జగన్ ఆరోజు 'ఎలిబి' సృష్టించుకోవడం కోసం ఒక పన్నాగం పన్నారు. కుట్ర తోనే రిటైర్డ్ ఐఏఎస్ ను, ఉమ్మారెడ్డిని.మాజీ పార్లమెంట్ సభ్యుడిని, మరో పెద్దమనిషిని మీటింగ్ కుఎన్నుకోవడం 'ఎలిబి' కోసమే. జగన్ కి మానవత్వం, స్పందించే హృదయం లేదు, ఉంటే బాబాయి చనిపోయాడని తెలిసికూడా మీటింగ్ కంటిన్యూ చేస్తారా? ఆనాడు తండ్రి చనిపోయి శవం ఇంటికి రాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేశారు. అజయ్ కల్లం, రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా పనిచేసిన వ్యక్తి అబద్ధాలు మాట్లాడటం సరైందికాదు.. ఆయన వాస్తవాలు సీబీఐకి చెప్పాలి. జగన్ తన బాబాయి చనిపోయిన విషయం మేనిఫెస్టో సమావేశం లో తెలియజేసినప్పుడు ఆ విషయం సీబీఐకి అజయ్ కల్లం, ఉమ్మారెడ్డి తదితరులు ఎందుకు ఇంతవరకు తెలియజేయలేదు? ఈ కేసులో పెద్ద కుట్రకోణం దాగివుంది. సీబీఐ ఆ కుట్రను ఛేదించి, అసలు సిసలైన దోషులను అరెస్టు చేయాలి. సీఎంను, ఆయన శ్రీమతిని విచారణ చేయకుండా ఈ కేసు దర్యాప్తు పూర్తికాదు. అవినాశ్ రెడ్డిని అరెస్టు చేయకుండా సీబీఐ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తోంది? అజయ్ కల్లం, ఉమ్మారెడ్డి కూడా సీబీఐ దర్యాప్తుకు సహకరించి వాస్తవాలు తెలియజేయాలి.

జగన్ ఏమీ తెలియని నంగనాచిలాగ బుకాయించడం ఎంతవరకు సబబు? నాలుగు సంవత్సరాలకుపైగా ముఖ్యమంత్రిగా వెలగబెట్టి సాధించింది ఇదా? వివేకా హత్య సమాచారం తెలిసినా.. రహస్యంగా ఉంచడంలో మతలబేంటి? సీఎంకు వివేకా హత్య గురించి తెలిసి కూడా బహిరంగపరచకపోవడం రాజ్యాంగ విరుద్ధం కాదా? 31, మే 2019న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో దేవుడిసాక్షిగా నమ్ముకున్న ఏసుప్రభువు సాక్షిగా "నా నోటీసుకు వచ్చిందేదీ దాచను" అని ప్రమాణం చేయలేదా? ప్రమాణం చేసి కూడా దాచారు. తెలవారుజామున 4 గంటలకు రాజకీయ మీటింగ్ పెట్టడంతోనే తెలిసిపోతోంది ఇదొక నాటకమని. ఓఎస్ డీ కృష్ణమోహన్ రెడ్డి మీటింగ్ జరుగుతున్న సమయంలో ఫోన్ లో అవినాష్ రెడ్డి మాట్లాడారు. ఆ ఫోన్ లో జగన్ మాట్లాడాలి. ఓఎస్ డీ అవినాష్ రెడ్డి ఫోన్ చేశారు. ఈ ఫోన్ లోనే జరగాల్సిన తతంగం జరిగిపోయింది. మీరు మాకు ఒప్పజెప్పిన కార్యాన్ని సంపూర్ణంగా పూర్తి చేశాం అని జగన్ కు సమాచారం అందినట్లు తెలుస్తోంది. బాబాయ్ ని చంపేశాం అని చెప్పినట్లుగానే ఆ ఫోన్ సారాంశంగా భావించొచ్చు. మేడమ్ పీఏ నవీన్ ఫోన్ వచ్చింది. మా బాబాయ్ ఇక లేరు అనగా మై అంకుల్ ఈజ్ నో మోర్ అనగానే ఎవరైనా నోరు మూసుకుంటారా? ఎలా చనిపోయారు? ఏమీ అని వివరాలు అడగరా? జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు శవాన్ని కూడా చూడకుండా సంతకాలు తీసుకున్నారు. ఇక్కడ బాబాయ్ చనిపోతేనేమో నాన్ ఫాస్టింగ్ మీటింగ్ పెట్టి కంటిన్యూ చేశారు. జగన్ కు మానవత్వం లేదు, స్పందించే హృదయం అంతకన్నా లేదు. మరణం వార్త తెలియగానే భోరున ఏడవాల్సింది




పోయి మూడవ పేజి తీయండి చర్చిద్దాం అని ఎవరైనా అంటారా? ఎలా చనిపోయారని మీటింగ్ లో ఉన్న పెద్దలు అడగరా? ఇప్పుడే బురదలో కూరకపోయారు. ఇంకా కూరుకుపోవాలని 160 స్టేట్ మెంట్ గురించి చెప్పారు. గతంలో మంచి పేరున్న అజయ్ కల్లం ను ఏ శక్తి ఇలా మార్చిందో తెలియడంలేదు. హత్య చేసిన వ్యక్తి జగన్ కు ఫోన్ చేసి వివేకాది గుండెపోటు అని చెప్పి ఉండాలి, లేకుంటే పై అంతస్తు నుంచి కింది అంతస్తుకి వచ్చేటప్పటికి జగన్ వివేకాది గుండెపోటు అని సృష్టించుకొనైనా ఉండాలి. లేకుంటే అవినాష్ రెడ్డి అయినా చెప్పివుండాలి. వివేకానందరెడ్డి మృతి పై ఆ సమయంలో జరుగుతుండిన మేనిఫెస్టో మీటింగ్ లో చర్చించి ఉండాల్సింది. మీటింగ్ నుంచి జగన్, ఆయన భార్యను వెళ్లిపొమ్మని పంపించి ఉండాల్సింది. కానీ అలా జరగలేదు. జగన్ ది నిరంకుశ మనస్తత్వం. వివేకానందరెడ్డిని హత్య చేయాలన్న ప్రణాళికలోని వ్యక్తే జగన్ కు ఫోన్ చేసి ఉండివుండవచ్చు. సీఎం జగన్ కు తెలియకుండా ఈ హత్య జరగలేదు. సీబీఐ దీన్ని వదలదు. ముఖ్యమంత్రి శ్రీమతినికూడా సీబీఐ విచరిస్తుంది. ఈ కేసులో సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారు? నిజాలు ఎందుకు చెప్పడంలేదు? నిర్దోషి అన్న వ్యక్తి ఎందుకు సీబీఐని అవాయిడ్ చేస్తున్నారు? పేదవాడికొక న్యాయం.. ఉన్నవాడికి ఒక న్యాయమా? ఎంపీకి పార్లమెంటు సమావేశాలప్పుడు బీజీ షెడ్యూల్ ఉంటుందేమోగానీ మామూలు సమయాల్లో ఏం పని ఉంటుంది? మాటి మాటికి బెయిల్ తెచ్చుకోవడానికి అవకాశం ఇస్తారా? అందరికీ ఒకే న్యాయం అని చెప్పాల్సిన బాధ్యత సీబీఐ పైన కూడా ఉంది. తప్పు చేసినవారు ఎవరైనా సరే శిక్ష అనుభవించాల్సిందేనన్న మాట సీఎం నోట ఎప్పుడూ రాదు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని సురేష్ చెప్పడంతో సజ్జల అతని చొక్కా విప్పించారు. స్వేచ్ఛగా మాట్లాడే స్థితి కూడా రాష్ట్రంలో లేదు. ముఖ్యమంత్రికి తెలిసే ఇది జరిగివుంటుంది అందుకే బుకాయిస్తున్నారనే విషయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. సీబీఐ కాన్సిపిరెన్సీ గురించి ఎంక్వైరీ చేయాలి. జగన్ కు ఇంటర్ కమ్ లో ఫోన్ ఎప్పుడొచ్చింది? పైకి ఎప్పుడు వెళ్లారు? ఎంత సేపటికి దిగొచ్చారు? దిగి వచ్చినప్పుడు ఆయన ముఖ కవళికలు ఎలా ఉన్నాయో అజయ్ కల్లం, ఉమ్మారెడ్డి చెప్పాలి. పనైపోయిందనే సంతోషం కనపడిందా? లేక బాబాయి చనిపోయాడనే బాధ వ్యక్తమైందా? అనే విషయం చెప్పాలి. పదిమందికి నీతులు చెప్పే ఉమ్మారెడ్డి ప్రస్తుతం ఎందుకు మౌనంగా ఉన్నారు? వివరాలు సీబీఐకి ఎందుకు ఇవ్వలేదు? ఎందుకు దాచారు? సామాన్యుల కంటే అన్యాయంగా వ్యవహరించారు. హుటాహుటిన బాబాయి చనిపోయిన ప్రదేశానికి వెళ్లాల్సిన జగన్ తీరిగ్గా మీటింగ్ కండక్ట్ చేయడమేంటి? ఈ ఎలిబితో ముఖ్యమంత్రి దొరికిపోయారు. సీబీఐ తన ఔన్నత్యాన్ని పోగొట్టుకోకూడదు. తల రెండు ముక్కలైతే గుండెపోటు అనడం ఏమిటి? దుర్మార్గంగా వ్యవహరించారు. నారాసుర రక్త చరిత్ర అని ఒక అభూత కల్పన చేశారని, ఇప్పటికైనా నిజం నిగ్గు తేల్చాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సీబీఐకి తెలిపారు.

## అమరావతిలో సెంటు పట్టాల పేరుతో జగన్మాయ

### గుంటూరులో తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన టీడీపీ కార్యవర్గ సమావేశం

అమరావతి రాజధాని భూముల విషయం సుప్రీం కోర్టులో పెండింగ్ లో ఉండగానే సెంటు పట్టాల పేరుతో పేద ప్రజలను సీఎం జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని సీఆర్డీయే పరిధిలో కనీసం 2.50 సెంట్ల భూమి లేనిదే ఎటువంటి గృహ నిర్మాణం చేపట్టడానికి వీలులేదని తెలిసినా జగన్ రెడ్డి మాత్రం తన రాజకీయ లబ్ధి కోసం సెంటు పట్టాల పేరు పేదలను మభ్య పెడుతున్నారని అన్నారు. మోసకారి, దగాకోరు జగన్ రెడ్డి మాటలను విని పేద ప్రజలు మోసపోవద్దని కోరారు. గురువారం గుంటూరులో శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జిల్లా టీడీపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నివాసముంటున్న తాడేపల్లి ప్యాలెస్, హైదరాబాదు లోటస్ పాండ్ ప్యాలెస్, బెంగుళూరులో ఉన్న 70 గదుల ప్యాలెస్ ఎవరిపేరుతో ఉన్నాయో చెప్పాలన్నారు. ఇడుపులపాయలో దళితుల అసైన్డ్ భూములు ఎన్ని వందల ఎకరాలు జగన్



రెడ్డి అధీనంలో ఉన్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నివాసం ఉంటున్న ఉండవల్లి ఇంటిపై... అసలు వేయని రింగురోడ్డులో అవకతవకలు జరిగాయని వైసీపీ ప్రభుత్వం ఆరోపించడం దుర్మార్గమన్నారు. ఈనెల 27, 28 తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రిలో జరుగు మహానాడును విజయవంతం చేయాలని శ్రేణులకు శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జి.ఓ నెం1 హైకోర్టు రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిదాయకమని, ఈ నిర్బంధ చీకటి చట్టాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి హైకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు అని పోతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. వందకు పైగా జీవోలను హైకోర్టు రద్దు చేసి, సీఎం జగన్ రెడ్డి పాలనను ఎండగడితే.... ఇంకా ముఖ్యమంత్రిగా సిగ్గు లేకుండా కొనసాగుతున్నందుకు రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. జగన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, ఆకుల సాంబశివరావు, ఆడకా శ్రీనివాసరావు, జంపని హనుమంతరావు, శాఖమూరి నారాయణ ప్రసాద్, పానకాల వెంకటమహాలక్ష్మి, గోళ్ళ ప్రభాకర్, దామచర్ల శ్రీనివాసరావు, కల్లూరి శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, వల్లంశెట్టి వీరయ్య, కొత్తపల్లి కోటేశ్వరరావు, మేళం సైదయ్య, బొర్రు లీలాకృష్ణ, ఘంటసాల సోమశేఖర్, అమర్తలూరి బసవబాబు, పాటిబండ్ల బలరాం, కొనకళ్ల సత్యనారాయణ, తలతోటి సురేంద్ర, మల్లెంపూడి శ్రీనివాసరావు, యర్రగోపు నాగేశ్వరరావు, వీరిశెట్టి జగన్ మోహన్ రావు,తాటిబోయిన రాజగోపాల్, గుంటుపల్లి మధుసూదనరావు, వీరంకి రంగారావు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# రాయలసీమ



రాష్ట్రంలో జగన్ పుణ్యమా అంటూ పరిపాలన గాడితప్పింది. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చివేశారు. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాలి.

– కాల్వ శ్రీనివాసులు, పార్లమెంటు అధ్యక్షులు

## వైసిపి నుండి టిడిపిలోకి మొదలైన వలసలు!

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీడీపీ జాతీయనేత నల్లారి



అన్నమయ్యజిల్లా పీలేరు మండలం జాండ్ల గ్రామం నుండి ప్రముఖ వైసిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాండ్ల గ్రామం వైసీపీ నాయకులు, బాజ్జిరెడ్డి,అనీల్ కుమార్ రెడ్డి,సిద్ధారెడ్డి పలువురు ప్రముఖుల తోపాటు రవి నాయక్,దేవేంద్ర పలువురు వైసీపీ నాయకులు కార్య కర్తలను తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కట్టలేని వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు అసహించు కొంటున్నారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో కాలం గడుపు తున్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదని అన్నారు.

తెలుగుదేశంపార్టీ ఎక్కడ కార్యక్రమాలు చేపడితే అక్కడ అడ్డుకోవడం, రాళ్లు రువ్వడం, పోలీసుల చేత కేసులు పెట్టించి వ్యక్తిగత దూషణలకు దిగడం లాంటి కక్ష సాధింపు చర్యలు తప్ప ఇంకేమి లేదన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఎండలా మండిపోతున్నాయని వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పార్టీలోకి చేరిన కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని. అన్నివిధాలా అందరికి అండగా ఉంటానని ఆయన తెలిపారు.

## కర్నూలులో ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమం



కర్నూలులో మౌర్య ఇన్ హొటల్ లో జరిగిన తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి కార్యక్రమం జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు కాలువ శ్రీనివాసులు, మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, ఆదోని నియోజకవర్గం ఇన్ చార్జ్ మీనాక్షి నాయుడు, ఆలూరు నియోజకవర్గం ఇన్ చార్జ్ కోట్ల సుజతమ్మ, కర్నూలు ఇన్ చార్జ్ టీజీ భరత్ , పత్తికొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ కెయీ శ్యామ్ బాబు, కోడుమూరు నియోజకవర్గం ఇన్ చార్జ్ అకేపోగు ప్రభాకం,ఎమ్మెల్సీ బిటి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, ఉమాపతినాయుడు, భూపల్ చౌదరి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవిన్, టి యన్ యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామంజనేయులు, అన్ని విభాగాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టత కోసం కలసికట్టుగా పనిచేద్దాం



పార్టీ పటిష్టత కోసం కలిసికట్టుగా పని చేద్దాం, మన లక్ష్యం పరిటాల శ్రీరామ్‌ను ఎమ్మెల్యే చేయడమే అని తెదేపా నాయకులు అన్నారు. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మవరం మున్సిపల్ పరిధిలో గల 09 వార్డులో గల 191,192,210 పోలింగ్ బూతులలో సెక్షన్ ఇంచార్జ్‌ల నియామకం కొరకు 09 వ వార్డు ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వార్డ్ నాయకులను ఉద్దేశించి తెదేపా నాయ కులు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్ కు సెక్షన్ ఇంచార్జిలను నియమించుకోవాలని ఇంచార్జ్ ఆదేశాలను ప్రతి ఒక్కరు పాటించి పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టు గా గట్టిగా కృషిచేసి ముందుకెళ్లాలని ఈ సందర్భంగా తెదేపా నాయకులు అన్నారు. వార్డు లోగల ప్రధాన సమస్యలపై తెదేపా నాయకులు ఆరా తీశారు. వచ్చేది తెలుగు దేశం ప్రభుత్వమేనని పరిటాలశ్రీరామ్ నాయక త్వంలో వార్డుల్లో గల సమస్యలను పరిష్కరిం చుకుందామని, అదేవిధంగా పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగు తుందని ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టత కోసం గట్టిగా కృషి చేసి పరిటాల శ్రీరామ్‌ని ఎమ్మెల్యేగా గెలిపించు కుందామని. తెదేపా నాయకులు వార్డు కమిటీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.

పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్‌కు సంబంధించి కనగానపల్లి మండల టీమ్ కు నేడు శ్రీ మతి పరిటాల సునీతమ్మ అక్క క్రికెట్ కిట్ అందజేయడం జరిగింది.



## మదనపల్లిలో ఇంటింటికి తిరిగి అభిప్రాయ సేకరణ



మదనపల్లి నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజక వర్గ ఇన్చార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నేతలు సమా వేశం నిర్వహించి ఇటీవల మదనపల్లి నియోజకవర్గంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది వాటిలో ప్రజలు పడుతున్న ముఖ్య సమస్యలైన వృద్ధులకు అనర్హులని పెన్షన్ తీసేయటం, పారిశుద్ధ్యం లోపించటం, రోడ్లు సరిగా లేకపోవడం, వంటి ముఖ్య సమస్యలు ప్రజా ముఖంగా తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



చంద్రగిరి నియోజకవర్గం, గాదెంకి పంచాయితీలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం" "పులివర్తి సుధారెడ్డి" నిర్వహించారు. పాకాల మండలం, గాదెంకి పంచాయితీలో జరుగుతున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పాల్గొన్నారు. పులివర్తి సుధారెడ్డి కి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి తెలియపరుస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు.

## కనగానపల్లి, తల్లిమడుగుల గ్రామంలో ఉద్రిక్తత



కనగానపల్లి మండలం తల్లిమడుగుల గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసు కుంది. తల్లిమడుగుల గ్రామంలో 144 సెక్షన్ పోలీసులు విధించారు. తల్లి మడుగులలో గ్రామ పోరంబోకు భూమిలో వేసిన చిన్న చిన్న షాపులను పోలీసులు తొలగిస్తున్నారు. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.వైసీపీ వారి షాపులను వదిలేసి తెలుగుదేశం పార్టీ వారి షాపులను మాత్రమే తొలగిస్తున్నారని షాపు యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొదటి స్థానంలో అర్బన్



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం నిర్వ హించి ప్రజల మధ్యకు వెళ్ళడంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం మొదటి స్థానం లో ఉండడం, ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుండి వైసీపీ ప్రభుత్వంకి వ్యతి రేకంగా 84,135 మిస్డ్ కాల్స్ రావడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ కార్యాల యంలో టీడీపీ శ్రేణులు అందరినీ కలిసి వారి ని అభినందించిన అనంతపురం అర్బన్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి మీడియాతో మాట్లాడడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# సంపాదకీయం

పార్టీ పాటలు

## ఇదో కొత్త రకం నాటకం

తన అరాచకాలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనే శక్తి లేక జగన్ రోజుకొక కొత్త నాటకానికి తెరలేపుతుంటారు. అందులో మరొక భాగమే అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు. చంద్రబాబు నాయుడు అమరావతినీ రాజధానిగా ప్రకటించాక పేదల కోసమే ఐదువేల ఇల్లు కట్టించారు. వాటిని బాగు చేసి పేదలు ఇవ్వడానికి నాలుగేళ్లగా తీరికలేని సీఎం జగన్ వాటీ జోలికి వెళ్లకుండా కొత్తగా అమరావతి లో పేదలకు ఇళ్ల స్థలాలు అనే పల్లవి ఎత్తుకున్నారు. ఇప్పటికప్పుడు జగన్ కు పేదలపై ఎందుకింత ప్రేమ పుట్టుకొచ్చిందో అర్థం కాని విషయమే. సమస్యలపై నుంచి ప్రజలు దృష్టిని మరల్చాలంటే చాలా అంటే మరొక కొత్త అంశాన్ని తెర మీదకి తీసుకొస్తే పాత దానిని జనం మర్చిపోతారన్నది ఆయన పాలసీ. పేదలపై వల్ల మాలిన ప్రేమ ఉన్న జగన్ తాడేపల్లి ప్యాలెస్ పక్కన పేదలు ఎవరు ఉండకూడదని రాత్రి కి రాత్రి కూల్చి వేస్తే అప్పుడు వారి మీద అభిమానం ఏమైందో ఆయన చెప్పవలసి ఉంటుంది. ఈ నాటకంలో కొందరు ప్రజాప్రతి నిధులు దళిత నేతలు దళిత మంత్రులు తమ స్వలాభం కోసం ప్రజల ప్రాంతాల మధ్యన చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాకముందే నా మీద ప్రపంచాన్ని జయించినట్టుగా జగన్ వందిగా ఏదో జయించినట్టుగా భావిస్తున్నారు. ఎడారి అని, స్మశానమని,పందులు తిరుగుతున్నాయని అవహేళన చేసిన వారే ఇప్పుడు అక్కడ పేదలకు ఇల్లు ఎలా ఇస్తారో ఆలోచించుకోవాలి. సుప్రీంకోర్టు తీర్పు రాకముందే తూతు మంత్రంగా పట్టాలిస్తే భవిష్యత్తులో సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వస్తే పేదలకు ఇచ్చిన స్థలాలను ప్రభుత్వం వెనుకకు తీసుకుంటుందా అనేది ప్రశ్నార్థకం. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలు పట్టాలు ఉపయోగపడనప్పుడు పేదలు నష్టపోరా? పేదల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ఉపయోగపడేలా పనులను చేయాల్సిన జగన్ ప్రభుత్వం ఎన్నికల దృష్టిలో పెట్టుకొని చేయడం తప్పు పట్టించే చర్యగా చెప్పుకోవాలి. చంద్రబాబు కట్టించిన ఇళ్లను ప్రజలు ఇవ్వడానికి తీరిక లేని ముఖ్యమంత్రి తాను పేదల పక్షపాతి అని చెప్పుకోవడంలో సమంజసం అనిపించుకోదు. త్వరలో విశాఖపట్నంలోనే కాపురం ఉంటానని జగన్ చెబుతున్నారు. అక్కడ కూడా 50 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల అవసరం ఉంది. పేదలపై అంతలా ప్రేమ చూపిస్తున్న జగన్ అమరావతిపై గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులను ఎందుకు అమలు చేయలేదో సంజాయిషీ ఇచ్చుకోవలసిన అవసరం ఉంది. జగన్ సర్కార్ ఆర్భాటంగా పేదలకు ఇచ్చినా స్థలాల్లో ఇప్పటివరకు ఇళ్ళ నిర్మాణమే పూర్తి కాలేదు. ఆ స్థలాల్లో పేదల చేత ఇళ్ళు కట్టించడానికి నానా రకాలుగా ప్రయత్నిస్తున్న జగన్ సర్కార్ చివరకు వారిని బెదిరించే స్థాయికి దిగజారింది. ఇళ్లు కట్టుకోకపోతే ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. పరిస్థితి ఇలా ఉండగా అమరావతిలో ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి జగన్ సర్కార్ ఎందుకు ఉత్సాహం చూపిస్తున్నదో అర్థం కాని విషయం.

---

# రాష్ట్రంలో దోపిడీ రాజ్యం సాగుతుంది : దేవినేని

సుప్రీంకోర్టు తాజాగాఇచ్చిన తీర్పు, గతంలోఎన్జీటీ తీర్పు రాష్ట్రప్రభుత్వానికి చెంపపెట్టుఅని, రాష్ట్రంలో దోపిడీరాజ్యం సాగుతోంది అనిచెప్పడానికి నిదర్శన మని, పర్యావరణ చట్టాలు కాపాడాలనే బాధ్యతను ముఖ్యమంత్రి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విస్మరించడం సిగ్గుచేటు అని, వారిచేతగానితనం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అవులపల్లి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రశ్నార్థకంగా మార్చిందని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులపేర్లు చెప్పగానే మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ గుర్తుకొస్తారు. రాయలసీమకు తాగునీరు, సాగునీరు అందుతుంది అంటే దానికి కారణం తెలుగు గంగప్రాజెక్టే. ఎన్టీఆర్ ఆలోచనలకు కార్యరూపమిస్తూ హంద్రీనీవా కోసం చంద్రబాబు వేలకోట్లు ఖర్చుపెట్టారు. హంద్రీనీవా కాలువలద్వారానే కృష్ణాజలాలను కుప్పం సరిహద్దుల వరకు తీసుకెళ్లారు. అవుకు టన్నెల్ నిర్మాణాన్ని చంద్రబాబు ఛాలెంజ్ గా తీసుకొని పూర్తిచేశారు. రూ.,3500 కోట్లుఖర్చుపెట్టి పులివెందులకు నీళ్లు ఇచ్చారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి బంధువులకు చెందిన పీ.ఎల్.ఆర్ కనస్ట్రక్షన్స్ సంస్థకు ఉమ్మడిచిత్తూరు జిల్లాలోని మూడు రిజర్వాయర్ల నిర్మాణ పనుల్ని రూ.3వేలకోట్ల అంచనాతో కట్టబెట్టారు. అవులపల్లి, ముదివేడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్లకు సంబంధించిన పనులు నిలిపి వేయాలన్న ఎన్జీటీ తీర్పుపై పెద్దిరెడ్డి ఏం సమాధానం చెబుతాడన్నారు. రిజర్వాయర్ల పరిధిలోని నిర్వాసితులకు ఎప్పుడు న్యాయం చేస్తారు అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి వచ్చాక హంద్రీనీవా కాలువలపనుల్ని పూర్తిగా పడుకోబెట్టాడు. గాలేరు నగరి, జీఎన్ఎస్ఎస్ పనులు గాలికి వదిలేశాడు. నీళ్లుతేలేని ప్రాజెక్టుల్లో అవినీతిచేయడానికే మంత్రిపెద్దిరెడ్డి బంధువులకు చెందిన పీ.ఎల్.ఆర్ కనస్ట్రక్షన్స్ సంస్థకు రూ.3వేలకోట్లతో మూ డు ప్రాజెక్ట్ ల పనులు అప్పగించారు. అవులపల్లి, ముదివేడు, నేతిగుంటపల్లి రిజర్వా యర్లకు సంబంధించిన పనులు నిలిపి వేయాలన్న ఎన్జీటీ తీర్పుపై పెద్దిరెడ్డి ఏం సమాధానంచెబుతాడు? ఆయా రిజర్వాయర్ల పరిధిలోని నిర్వాసితులకు ఎప్పుడు న్యాయం చేస్తారు? పరిహారం ఊసు లేక నిర్వాసితులు లబోదిబో మంటుంటే జగన్ రెడ్డికి, పెద్దిరెడ్డికి చీమకుట్టినట్టు లేదు. అసలు మాకు ఎలాంటి ప్రాజెక్ట్ అక్కర్లేదనే పరిస్థితికి నిర్వాసితుల వచ్చారంటే వారివేదనకు రోదనకు కారణం ఈ ప్రభుత్వ చేతగానితనం కాదా? పరిహారం ఇవ్వమన్నా, పనులు ఆపమన్నా, నిర్వాసితుల్ని కాపాడాలన్నా లెక్క లేకుండా గుడ్డిగా ముందుకెళ్లి చివరకు ఇలాంటి పరిస్థితి తెచ్చుకున్నారు. మూడురిజర్వాయర్లకు జీవోనెం-461 ద్వారా మంత్రిపెద్దిరెడ్డి కోరికప్రకారం సెప్టెంబర్ 2, 2020న పరిపాలన అనుమతులు ఇచ్చారు. చట్టాలను లెక్కచేయకుండా, రిజర్వాయర్ల నిర్మాణం పేరుతో ఇప్పటికే దాదాపు రూ.1600కోట్లు కాజేశారనే వాదనలు వినిపిస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. చట్టాలు మా చుట్టాలన్నట్టు సుప్రీంకోర్టుచెప్పినా, ఎన్జీటీ తీర్పు ఇచ్చినా లెక్కచేయకుండా ఇప్పటికీ పనులు కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మూడు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టడం వెనకున్న కుట్రకోణాన్ని ముఖ్యమంత్రి బహిర్గతం చేయాలి. సుప్రీంకోర్టుచెప్పినా, ఎన్జీటీ తీర్పు ఇచ్చినా లెక్కచేయకుండా ఇప్పటికీ అవులపల్లి రిజర్వాయ ర్ నిర్మాణ పనులుచేస్తున్నారు. చట్టాలు మీచుట్టాలు అయ్యాయా అని పెద్దిరెడ్డిని, ముఖ్యమం త్రిని ప్రశ్నిస్తున్నాం. జగన్ రెడ్డి అడ్డగోలు దోపిడీపై జాతీయస్థాయిలో చర్చజరుగు తోంది. నిర్వాసితులకు న్యాయం చేయకుండా, సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా, కేంద్రప్రభుత్వ, ఎన్జీటీ అనుమతులు తీసుకోకుండా రిజర్వాయర్ల నిర్మాణంచేపట్టడం వెనకున్న కుట్రకోణంఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలి. తమకు న్యాయంచేయాలని వేడుకుంటున్న నిర్వాసితులపైకి పోలీసుల్ని పంపి ఎన్నాళ్లుఅరాచకం సాగిస్తారు? ల్యాండ్ అక్విజేషన్, ఆర్ అండ్ ఆర్, నిర్వాసి తులకు పరిహారం గానీ, ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ కమిటీ నిబంధనలు గానీ ఏవీ పెద్దిరెడ్డి ఇలాఖాలో అమలయ్యే పరిస్థితి లేదు. పెద్దిరెడ్డి చెప్పినట్టే అక్కడ చట్టాలు నడు స్తాయి. అందుకే నిర్వాసితుల బతుకులు రోడ్డునపడ్డాయి. భూములు, జీవితాలు కోల్పోయి న వారిపరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నీరు-చెట్టు, నీరు-ప్రగతిపథకాల కింద రాయ లసీమలోని ప్రతిఎకరాకు నీరు అందించేలా చంద్రబాబుగారు పక్కాగా ప్రాజెక్ట్ లు, రిజర్వాయర్ల నిర్మాణం చేపడితే, వాటినితుంగలోతొక్కి జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకున్నాడు. ఎవరైతే నిర్వాసితులుఉన్నారో, వారంతా చందాలు వేసుకొని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చెన్నైబెంచ్) లో అప్పీలుచేశారు. ప్రభుత్వం, అధికారులు, మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలపై ఎన్జీటీ రూ.100కోట్ల జరిమానా విధిస్తూ, నిర్వాసితుల కష్టానికి న్యాయంచేసింది. ఎన్జీటీ మొదటి ఉత్తర్వుల్ని అధిగమించడానికి స్టేట్ ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ అథారిటీ పేరుతో అవులపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి పర్యావరణ అనుమతులు పొందినట్టు అబద్ధాలు చెప్పారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని 3.5టీఎంసీల నుంచి 2.5టీఎంసీలకు మార్చి చూపించి ఈసీ తెచ్చినట్టు నాటకాలు ఆడారు. రైతులు హైకోర్టుని ఆశ్రయిస్తే అక్కడా అబద్ధాలుచెప్పి తప్పిం చుకున్నారు. రాష్ట్రపర్యావరణ ప్రభావ అంచనా కమిటీకూడా మంత్రి పెద్దిరెడ్డి కిందపనిచేస్తోంది . దాన్ని అడ్డుపెట్టుకొని నాటకాలుఆడారు.



ఇంతచేసిన మంత్రిపెద్దిరెడ్డి పాపం చివరకు ఎన్జీటీ లో పండింది. బాధితరైతుల్ని భయపెట్టి దారికితెచ్చుకోవడానికి వారిపై అట్రాసిటీకేసులు పెట్టి, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతులు లేకుండా, అర్థరాత్రుళ్లు కూడా ఉత్తుత్తిపనులుచేసి, రూ.1600కోట్లు బిల్లులుచేసుకున్నారు. అటవీభూములు విని యోగిస్తూ, ఆశాఖ అనుమతిలేకుండా అటవీచట్టాలను తుంగలో తొక్కారు. ఏ కేటగిరిలో ఉన్న ప్రాజెక్ట్ ను బీ2 కేటగిరిలోకి మార్చి, అబద్ధాలతో రిపోర్ట్ తయారుచేసి, నేరపూరితంగా, కుట్రపూరితంగా కేంద్రప్రభుత్వాన్నే మోసగించారు. జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి వారికి అనుకూ లంగా పనులుచేసుకోవడానికి ఏ రోటికాడ ఆపాటపాడారు. ఏదితోస్తే అదిచెప్పి తప్పించు కున్నారు. పరిశీలన, ఆధారాలులేకుండా ప్రభుత్వం తరుపు ఎన్విరాన్ మెంట్ క్లియరెన్స్ ఇచ్చారు. సుప్రీంకోర్టు తక్షణమే ఎన్జీటీకి రాష్ట్రజలవనరుల శాఖ రూ.100కోట్లు చెల్లించాలన్న తీర్పుకి ముఖ్యమంత్రి బాధ్యత తీసుకుంటాడా? పర్యావరణ హానికి, నిర్వాసితులకు మంత్రి పెద్దిరెడ్డి న్యాయంచేస్తాడా? ప్రభుత్వంపై పోరాడిన బాధితరైతుల్ని తెలుగుదేశం తరుపున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. తప్పుచేసిన అధికారులందరినీ కఠినంగాశిక్షించి, నిర్వాసితులకు న్యా యం చేయాలి" అని దేవినేని డిమాండ్ చేశారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



సీఎం జగన్ మీద ఉన్న కోర్టు కేసుల విముక్తి కోసం వైసిపి ప్రభుత్వం రాజశ్యామల మహాయాగం చేసింది. ప్రజాధనంతో చేసిన ఈ మహాయాగం ప్రజల సంక్షేమం కోసం కాదు. కోర్టు కేసుల నుంచి విముక్తి, శత్రుసంహారం కోసమే ఈ యాగం నిర్వహించారు. - పట్టాభిరామ్

## కందుల త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా మార్కాపురం జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతూ ఉండడంతో త్వరగా కోలుకోవాలని గురువారం టిడిపి నాయకులు మార్కండేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 4వ బ్లాక్ తెదేపా నాయకులు కనిగిరి రమణ, పొత్తం ప్రసాద్, ఎం రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులపై వైసీపీ ప్రభుత్వం మోయలేని ధరాభారం

నాలుగేళ్ల వైసీపీ పాలనలో నిత్యావసరాల ధరలు సామాన్యులకు మోయలేని భారంగా పరిణమించాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయదుర్గం పట్టణంలోని 31, 12 వార్డుల్లో జరిగిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పలువురు కాలవ ఎదుట ఏకరువు పెట్టారు. పెరిగిన కరెంటు చార్జీల భారం భరించలేకున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆదాయంలో సగభాగం కరెంటు బిల్లులకు, గ్యాస్, డీజిల్, పెట్రోలుకే సరిపోతోందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీటి ధరలను కంట్రోలు చేయాలని ప్రజలు కాలవతో మొరపెట్టుకున్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా డీజిల్ ధరలు పెరిగితే రాష్ట్ర పన్నులో లీటరుకు రూ. 2ను తగ్గించామని కాలవ శ్రీనివాసులు గుర్తుచేశారు. తద్వారా డీజిల్ రేటుతో పాటు రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర



ధరలు అదుపులోకి వచ్చాయన్నారు. ప్రస్తుతం డీజిల్, పెట్రోల్ ధరలు మండుతున్నా, జగన్ రెడ్డి రాష్ట్ర పన్నును కొంత తగ్గించే ఆలోచన కూడా చేయకపోవడం దుర్మార్గమన్నారు. పెట్రో ధరలను కేంద్రంతో పాటు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాయన్నారు.

పేదలు ఏమైపోయినా తనకేమిలే అన్న చందంగా సీఎం వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసరాల ధరలను తప్పక నియంత్రిస్తామని కాలవ ప్రజలకు భరోసా ఇచ్చారు.

# ధర్మవరంలో పసుపు జెండా ఎగరాలి

ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మవరం మున్సిపల్ పరిధిలో పోలింగ్ బూతులలో సెక్షన్ ఇంచార్జ్‌ల నియామకం కొరకు ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వార్డ్ నాయకులను ఉద్దేశించి టిడిపి నాయకులు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్‌కు సెక్షన్ ఇంచార్జిలను నియమించుకోవాలని గౌరవ ఇంచార్జ్ ఆదేశాలను ప్రతి ఒక్కరు పాటించి పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా గట్టిగా కృషిచేసి ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డులోగల ప్రధాన సమస్యలపై టిడిపి నాయకులు ఆరా తీశారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని పరిటాలశ్రీరామ్ నాయకత్వంలో వార్డుల్లో గల సమస్యలను పరిష్కరించుకుందామని, అదేవిధంగా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పార్టీ



పటిష్టత కోసం గట్టిగా కృషి చేసి పరిటాలశ్రీరామ్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని. ఈ సందర్భంగా తెదేపా నాయకులు వార్డు కమిటీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు షరీఫ్, కంచన్న, చట్టా లక్ష్మీనారాయణ, గడ్డం కుళ్ళాయప్ప, సనత్ కుమార్, చింతపులుసు పెద్దన్న, మారుతీ స్వామి, బడిగింజల రమణ, పుట్లూరు సంజీవులు, అసలామ్ బాషా, తోట వాసుదేవ వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు పరిపాలన అనివార్యం



రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు పూర్తిగా సహకరించారని టిడిపి ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో దోపిడీలు, దాడులు భరించలేకపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టడంతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## 22న కాకినాడలో మినీ మహానాడు

ఈనెల 22వ తేదీన కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో మినీ మహానాడును నిర్వహిస్తున్నామని ఈ మహానాడుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులను ఆహ్వానిస్తున్నట్లు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ శతవసంతాల సందర్భంగా ఆయా జిల్లాల్లో నిర్వహించిన ఈ మినీ మహానాడులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈనెల 27, 28 తేదీల్లో రాజమండ్రిలో భారీ ఎత్తున మహానాడుని నిర్వహిస్తున్నామని 27న లక్ష మందికి, 28న రెండు లక్షల మందికి భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గురువారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో జ్యోతుల విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం వంద రోజులు పూర్తి చేసుకుందని ఈ యాత్రలో తమ యువనేత లోకేష్ 1250 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు చెప్పారు.

# పేదల ఆకలి తీర్చడమే టీడీపీ లక్ష్యం

పేదల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, దాని కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ గురువారం 29వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 17వ రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ. మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో



ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని. నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 520 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంబటి లక్ష్మిరాజ్యం, టీఎన్టీఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శంకర్ . మోహన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

రాష్ట్రంలో సారా నిరోధానికి కఠిన చర్యలు చేపట్టాలని, అవసరమైతే సారా వ్యాపారులపై గూండా చట్టం ప్రయోగించాలి. రాష్ట్రవ్యాప్తంగా కల్తీమద్యం విక్రయాలపై ఫిర్యాదు చేయడానికి అమలులో ఉన్న 10581 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలిసేలా ఏర్పాట్లు చేయాలి. - స్టాలిన్, సీఎం



# 'ప్రత్యేక లోయ' డిమాండ్

### మణిపూర్ బీజేపీలో ముసలం
### మంత్రివర్గంపై ఎమ్మెల్యేల ఫిర్యాదు
### పదిమంది ఎమ్మెల్యేల మెమోరాడం
### తల పట్టుకున్న అమిత్ షా



ఇటీవల మణిపూరనలో విధ్వంసం సఋష్టించిన మంటల ధాటి పాలకపార్టీ బీజేపీని సోకింది. ఏకంగా రాష్ట్రప్రభుత్వంపైనే పాలక బీజేపీ ఎమ్మెల్యేలు అవిశ్వాసం ప్రకటించేందుకు సాహసించారు. తమ అసమ్మతి తెలుపుతూ ఏకంగా కేంద్రం హోంమంత్రి అమిత్ షాకు పదిమంది ఎమ్మెల్యేలు మెమోరాండం సమర్పించారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారు అమిత్ షాకు చెప్పారు. మెజారిటీ మెయిటీ కమ్యూనిటీ ఎస్టీ డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ పది కొండ జిల్లాలు పిలుపునిచ్చిన సంఘీభావ ర్యాలీ తరువాత మే 3 న ఆందోళన ప్రారంభమైనప్పటి నుంచి ఏ కేంద్ర మంత్రి కూడా రాష్ట్రాన్ని సందర్శించకపోవడం పట్ల వారు విచారం వ్యక్తంచేశారు. చిన్-కుకి-మిజో-జోమీ-హ్మార్ కమ్యూనిటీలకు చెందిన పది మంది మణిపూర్ ఎమ్మెల్యేలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఒక మెమోరాండంలో తమ ప్రజలు బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై 'విశ్వాసం కోల్పోయారని' పేర్కొన్నారు. మే 3న చెలరేగిన హింసాకాండ తర్వాత లోయలో పునరావాసంలో పడిందని వారు పేర్కొన్నారు. అధికార బీజేపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు, ఇద్దరు కుకీ పీపుల్స్ అలయెన్స్‌కు చెందిన ఒక స్వతంత్రుడు, ప్రబలంగా ఉన్న అశాంతి గురించి వివరించడానికి మరియు "ప్రత్యేక పరిపాలన" కోసం సోమవారం ఢిల్లీలో షాను కలిశారు. మణిపూర్ రాష్ట్రం నుంచి విడిపోవాలని డిమాండ్ చేస్తూ మూడు పేజీల మెమోరాండం అందజేశారు. భద్రత లేని లోయలో పునరావాసం తమ రాష్ట్ర ప్రజలు ఊహించుకోలేరని వారన్నారు. "మీటీలు మమ్మల్ని ద్వేషిస్తారు. ప్రజలు నివసించే కొండల ప్రాంత విభజన ఇప్పుడు అవసరం. మేము ఇకపై కలిసి జీవించలేమని వారు స్పష్టం చేశారు. ప్రస్తుత అశాంతి కారణంగా రాష్ట్ర ప్రాదేశిక సమగ్రత దెబ్బతినదని హోం మంత్రి హామీ ఇచ్చారని సోమవారం ఇంఫాల్‌లో ముఖ్యమంత్రి ఎన్. బిరెన్ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్రతినిధి బృందం తెలిపిన ఒక రోజు తర్వాత ఎమ్మెల్యేలు షాను కలిశారు. 60 మంది సభ్యులున్న సభలో బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడా ఉంది. పది మంది ఎమ్మెల్యేలు ప్రస్తుతానికి ప్రత్యేక పాలనపై గట్టిగానే ఉన్నారని, వారు తమ పార్టీకి వ్యతిరేకం కాదని బీజేపీ ఎమ్మెల్యే ఒకరు స్పష్టం చేశారు. మణిపూర్‌లో 16 జిల్లాలు ఉన్నాయి.

# సిద్ధూ వైపే అధిష్ఠానం మొగ్గు

### ఉపముఖ్యమంత్రిత్వంతో సరిపెట్టుకున్న డీకే
### రేపు ప్రమాణ స్వీకారం



కర్ణాటక ముఖ్యమంత్రి పీటముడి ఎట్టకేలకు విడిపోయింది. కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యను, ఆయన డిప్యూటీగా డికె శివకుమార్‌ను కాంగ్రెస్ గురువారం ప్రకటించింది. మే 20న ఇద్దరు నేతలు ఇతర మంత్రులతో కలిసి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భావసారూప్య పార్టీల నేతలను ఆహ్వానిస్తారు. మే 13న పార్టీ విజయం సాధించినప్పటి నుంచి తీవ్ర చర్చల అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీసుకున్న నిర్ణయాన్ని ప్రధాన కార్యదర్శి (సంస్థ) జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్ తెలిపారు. కర్ణాటక విజయాన్ని సాకారం చేసేందుకు అగ్రనాయకత్వం సహా అందరు నేతలు చాలా కష్టపడ్డారని అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యను నిర్ణయించామని, డీకే శివకుమార్ మాత్రమే డిప్యూటీ సీఎం అవుతారని ఆయన అన్నారు. పార్లమెంటరీ ఎన్నికల వరకు పార్టీ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడిగా శివకుమార్ కొనసాగుతారని ఆయన చెప్పారు. ఇదే విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నేత రణదీప్ సూర్జేవాలా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఐదు హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య చాలా చర్చనీయాంశమైన అధికార భాగస్వామ్య ఫార్ములా గురించి అడిగిన ప్రశ్నకు వేణుగోపాల్, కర్ణాటక ప్రజలతో అధికారాన్ని పంచుకోవడం మాత్రమే అధికారాన్ని పంచుకునే ఫార్ములా అని అన్నారు. తమది ప్రజాస్వామ్య పార్టీ అని, తాము ఏకాభిప్రాయాన్ని నమ్ముతామే తప్ప నియంతృత్వాన్ని కాదని గత కొద్ది రోజులుగా జరుగుతున్న చర్చల్లో ఇది రుజువైందని ఆయన అన్నారు.

## 'జల్లికట్టు'పై తమిళనాడు చట్టానికి సుప్రీం సమర్థన

తమిళనాడులో సంప్రదాయ ఎద్దులను మచ్చిక చేసుకునే క్రీడ 'జల్లికట్టు'ను అనుమతిస్తూ చేసిన చట్టం చెల్లుబాటును సుప్రీంకోర్టు గురువారం సమర్థించింది. జస్టిస్ కె.ఎం. జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం కూడా మహారాష్ట్ర, కర్ణాటక చట్టాల్లో ఎటువంటి చట్టవిరుద్ధం లేదని నిర్ధారించింది. గత కొన్ని శతాబ్దాలుగా రాష్ట్రంలో 'జల్లికట్టు' కొనసాగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన చట్టం జంతువులపై ఏదైనా క్రూరత్వాన్ని కలిగి ఉంటే జాగ్రత్త వహించిందని కోర్టు పేర్కొంది. తమిళనాడు చట్టం చెల్లుబాటు అయ్యే శాసనమని, దానిలో ఎటువంటి లోపం లేదని బెంచ్ తరపున జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రకటించారు. "ఇది రంగురంగుల చట్టం కాదు, ఎందుకంటే ఇది క్రూరత్వాన్ని తగ్గిస్తుంది" అని కోర్టు జోడించింది. తీర్పులోని ఆపరేటివ్ భాగాన్ని చదివిన జస్టిస్ బోస్, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వంలో భాగమైన వాటిపై పిలుపునిచ్చేందుకు శాసనసభ ఉత్తమమైన సంస్థ అని, అది న్యాయవ్యవస్థ ద్వారా నిర్ణయించబడదని అన్నారు. మూడు రాష్ట్రాలు ఆమోదించిన సవరణ చట్టాలకు రాష్ట్రపతి ఆమోదం కూడా లభించిందని, జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించరాదని కోర్టు పేర్కొంది.

## రిజిజు స్థానంలో మేఘ్వాల్!

### కేంద్రమంత్రుల శాఖల్లో మార్పులు



కేంద్ర ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖకు బదిలీ అయిన న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్థానంలో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సలహా మేరకు కేంద్ర మంత్రి మండలిలోని మంత్రులకు శాఖలను తిరిగి కేటాయించారని రాష్ట్రపతి భవన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖను కిరణ్ రిజిజుకు కేటాయించినట్లు ఆ ప్రకటన తెలిపింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మేఘ్వాల్ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. రిజిజు స్థానంలో ఆయనకు ప్రస్తుతం ఉన్న పోర్ట్‌ఫోలియోలకు అదనంగా లా అండ్ జస్టిస్ మంత్రిత్వ శాఖలో స్వతంత్ర బాధ్యతలు అప్పగించారు.

## ఎంపీ రోడ్డు ప్రమాదం

### ఐదుగురు మృతి

మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్ జిల్లా మక్సీ పట్టణం సమీపంలో గురువారం ఉదయం వేగంగా వస్తున్న ప్రైవేట్ బస్సు ట్రక్కును ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందగా, మరో 15 మంది గాయపడినట్లు పోలీసు అధికారి తెలిపారు. బాధితులు ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లా నుంచి అహ్మదాబాద్‌కు వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తుండగా తెల్లవారుజామున 5 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని మాక్సీ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ గోపాల్ సింగ్ చౌహాన్ తెలిపారు. షాజాపూర్‌లోని దొంత గ్రామ సమీపంలో బస్సు ట్రక్కును ఢీకొట్టింది.

## రంగు, వయసు : ఆగిన పెళ్లి

### బిహార్ యువతి తెగువ

బిహార్ మహిళ పురుషుని వయస్సు, రంగు కారణంగా వివాహాన్ని రద్దు చేసింది. బలవంతం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. వరుడు పెళ్లి వేదిక నుంచి వెళ్లిపోయాడు.. వధువు సోదరీమణులు, తండ్రి, వరుడి తండ్రి, కెమెరామన్ సహా అతిథులు ఆమె నిర్ణయాన్ని మార్చుకోమని ఒప్పించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వరుడు తన కంటే పెద్దవాడు కావడం, నల్లపు రంగులో ఉండడం అతనిని వివాహం చేసుకోవడానికి నిరాకరించింది. వధువు, వరుడి మధ్య వయస్సు అంతరం గురించి ఎవరో వధువుకు తెలియజేశారు. ఆమె జై మాల వేడుకకు ముందు అతన్ని తిరస్కరించింది. వధువు తండ్రి, తోడబుట్టిన వాళ్లు ఆమె నిర్ణయాన్ని మార్చుకోమని ఆమెను ఒప్పించేందుకు ప్రయత్నించారు. బలవంతంగా పెళ్లి చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని వధువు బెదిరించడంతో చేసేదేమీ లేక పెళ్లి రద్దుచేశారు. దాంతో వరుడు వివాహ వేదిక నుండి వెళ్లిపోయాడు.